


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 53 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కడప గురువారం 30 అక్టోబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 53 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED :KADAPA THU 30 OCTOBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kadapa, Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




- మొంథా తుపాను బాధితులకు ఏపీ ప్రభుత్వం ఆర్థిక సాయం
- పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి తొలి దశలో సాయం
- ప్రతి వ్యక్తికి రూ.1000, కుటుంబానికి గరిష్ఠంగా రూ.3000
- ఇళ్లకు వెళ్లే ముందు బాధితులకు నేరుగా నగదు అందజేత
- విపత్తు నిర్వహణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ
- గత వారం కోస్తాంధ్రను అతలాకుతలం చేసిన మొంథా తుపాను

## ఏపీలో మొంథా తుపాను

# బీభత్సం

- తుపాను బాధితులకు తక్షణ సాయం.. సమీక్షలో సీఎం కీలక ఆదేశాలు
- భారీ పంట నష్టం.. యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్న చంద్రబాబు
- విద్యుత్, రహదారుల పునరుద్ధరణకు తక్షణ చర్యలు
- తుపాను మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం
- పారిశుధ్యం, తాగునీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్న సీఎం

### తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటన..

### మొంథా బీభత్సంపై సీఎం చంద్రబాబు సమీక్ష... మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు

- ఏపీ తీరాన్ని దాటిన తీవ్ర తుపాను మొంథా, పలు జిల్లాల్లో విధ్వంసం
- గాలుల బీభత్సానికి ఇద్దరు మృతి, భారీగా ఆస్తి, పంట నష్టం
- కోనసీమలో 20 వేల ఎకరాల్లో వరి పంట ధ్వంసమైనట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి
- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే, సమీక్ష
- పునరావాస కేంద్రాల్లోని బాధితులకు ఆర్థిక సాయం, నిత్యావసరాల పంపిణీ
- సహాయక చర్యల్లో పాల్గొంటున్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు

వివరాలు 2లో..

## యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలి



పెన్ పవర్ డెస్క్: మొంథా తుపాను ప్రభావంతో విరిగిపడిన చెట్లు, విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని ఏపీ డిప్యూటీ సీం పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. మొంథా ప్రభావంపై క్షేత్రస్థాయి నుంచి సమాచారం తెలుసుకున్నారు.

వివరాలు 2లో..

## లొంగిపోయిన 21 మంది మావోలు... రెడ్ కార్పెట్ స్వాగతం పలికిన అధికారులు

- ఛత్తీస్‌గఢ్‌లో పోలీసుల ఎదుట 21 మంది మావోయిస్టుల లొంగుబాటు
- వీరిలో 13 మంది మహిళలు, 8 మంది పురుషులు
- ఏకే-47 సహా 18 అత్యాధునిక ఆయుధాలు అప్పగింత
- ఎన్‌కౌంటర్లకు బదులు లొంగుబాటుకే ప్రభుత్వ ప్రాధాన్యం
- మావోయిస్టు అగ్రనాయకత్వం కుదేలు అయిందన్న బస్తర్ ఐజీ




వివరాలు 2లో..

## ఢిల్లీలో స్వేచ్ఛగా జీవిస్తున్నాను కానీ, ఆ దాడుల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకుంటున్నాను

- తన కుటుంబంపై హింసాత్మక దాడులు జరిగాయన్న షేక్ హసీనా
- వచ్చే బంగ్లాదేశ్ ఎన్నికల్లో పోటీ చేస్తామని స్పష్టీకరణ
- బంగ్లాదేశ్‌లో రాజ్యాంగ బద్ధ పాలన రావాలంటే తమ పార్టీ అధికారంలోకి రావాలన్న హసీనా



పెన్ పవర్ డెస్క్:ఢిల్లీలో తాను స్వేచ్ఛగా జీవిస్తున్నానని, అయితే కుటుం బంపై జరిగిన హింసాత్మక దాడుల నేపథ్యంలో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నానని

వివరాలు 2లో..

### వాతావరణ మార్పులతో పెను ముప్పు..

## ఏటా లక్షల మంది బలి..

### లాన్సెట్ నివేదికలో సంచలన విషయాలు!



- లాన్సెట్ నివేదికలో వాతావరణ మార్పులపై షాకింగ్ నిజాలు
- 1990ల నుంచి 63 శాతం పెరిగిన వడదెబ్బ మరణాలు
- వాతావరణ మార్పు ఓ ఆరోగ్య సంక్షోభమన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ
- ప్రపంచవ్యాప్తంగా వరదలు, కరవు, అంటువ్యాధుల విజృంభణ
- శిలాజ ఇంధన సబ్సిడీలపై ప్రభుత్వాల తీరుపై తీవ్ర విమర్శలు

పెన్ పవర్ డెస్క్:వాతావరణ మార్పుల ప్రభావంపై ప్రఖ్యాత 'లాన్సెట్ కౌంట్ డౌన్' విడుదల చేసిన నివేదిక యావత్ ప్రపంచాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. వాతావరణ మార్పుల విషయంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి వల్ల ఏటా లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోందని ఈ నివేదిక స్పష్టం చేసింది. ఈరోజు విడుదలైన ఈ నివేదిక ప్రకారం 1990లతో పోలిస్తే అధిక వేడి సంబంధిత మరణాలు 63 శాతం పెరిగాయి. 2012-21 మధ్య కాలంలో ఏటా సగటున 5,46,000 మంది వడదెబ్బ వంటి కారణాలతో మరణించినట్లు తేలింది.ప్రపంచవ్యాప్తంగా 128 మంది నిపుణులు కలిసి ఈ నివేదికను రూపొందించారు.

వివరాలు 2లో..

## ఓట్లు వేస్తామంటే మోదీ డ్యాన్స్ కూడా చేస్తారు

- ప్రధాని మోదీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ రాహుల్ గాంధీ
- ఓట్ల కోసం మోదీ ఏమైనా చేస్తారని విమర్శ
- ఛఠ్ పూజ సమయంలో మోదీ స్విమ్మింగ్ పూల్‌లో స్నానం చేశారని ఆరోపణ
- పారిశ్రామికవేత్తల కోసమే మోదీ పనిచేస్తున్నారని ఫైర్
- దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని హామీ
- బీహార్‌లో డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని కూల్చాలని పిలుపు




వివరాలు 2లో..

## మోదీ మంచివాడే... కానీ కఠినమైన వ్యక్తి

- దక్షిణ కొరియాలో ట్రంప్ పర్యటన
- భారత్-పాక్ అంశంపై స్పందన
- ప్రధాని మోదీ గురించి ప్రస్తావన

పెన్ పవర్ డెస్క్:భారత ప్రధాని నరేంద్ర మోదీ చూడటానికి ఎంతో మంచి వ్యక్తిలా కనిపిస్తారని, కానీ ఆయన చాలా కఠినమైన వ్యక్తి అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. బుధవారం తన ఆసియా పర్యటనలో భాగంగా దక్షిణ కొరియాలో మాట్లాడిన ఆయన, భారత్‌తో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందంపై త్వరలోనే

వివరాలు 2లో..



## మరో 48 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలి



- మొంథా తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో మంత్రి లోకేశ్ సమీక్ష
- తుపాను సహాయక చర్యలపై దృష్టిసారించిన మంత్రి
- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం
- విద్యుత్ పునరుద్ధరణ, పంట నష్టం అంచనాపై ప్రత్యేక దృష్టి
- ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని సూచన
- దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు వెంటనే చేపట్టాలన్న ఆదేశాలు
- బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేయాలని దిశానిర్దేశం

పెన్ పవర్ డెస్క్:మొంథా తుపాను తీరం దాటిన నేపథ్యంలో, ప్రభావిత జిల్లాల్లో సహాయక చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. తుపాను అనంతర పరిస్థితులపై విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

వివరాలు 2లో..

## రఫేల్ యుద్ధ విమానంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము...

### అంబాలా ఎయిర్‌బేస్‌లో గగన విహారం



- హర్యానాలోని అంబాలా ఎయిర్‌బేస్‌లో ప్రత్యేక సార్టీ
- పైలట్ యూనిఫాంలో గగన విహారం చేసిన భారత ప్రథమ పౌరురాలు
- వాయుసేన సామర్థ్యాలపై విశ్వాసాన్ని చాటిన రాష్ట్రపతి
- 'ఆపరేషన్ సిందూర్'లో రఫేల్ జెట్ల కీలక పాత్ర
- గతంలో సుఖోయ్-30 విమానంలోనూ ప్రయాణించిన ముర్ము

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం రఫేల్ యుద్ధ విమానంలో ప్రయాణించారు. హర్యానాలోని అంబాలా వాయుసేన స్థావరం నుంచి ఆమె ఈ ప్రత్యేక సార్టీలో పాల్గొన్నారు. ఇటీవల జరిగిన పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా

వివరాలు 2లో..

# ఎడిటర్ వ్యూ

## మరో 48 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలి

- మొదటి పేజి తరువాయి

ఈ సమావేశంలో హోంమంత్రి అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఆర్టీజీఎస్ సెక్రటరీ కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు. తుపాను నష్టం, సహాయక చర్యలపై లోకేశ్ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "రాబోయే 48 గంటల పాటు అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలి. తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని గృహాలు, వాణిజ్య సముదాయాలకు వందశాతం విద్యుత్ సరఫరాను తక్షణమే పునరుద్ధరించాలి. భారీ వర్షాల కారణంగా రహదారులపై పేరుకుపోయిన మట్టి, బురదను తొలగించేందుకు అగ్నిమాపక శాఖ చర్యలు తీసుకోవాలి" అని ఆదేశించారు.పంట నష్టం అంచనాలను వెంటనే రూపొందించాలని, దెబ్బతిన్న పంటలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని లోకేశ్ సూచించారు. మొంథా తీవ్ర తుపాను కారణంగా సంభవించిన ప్రాణ నష్టం, దెబ్బతిన్న నిర్మాణాలపై పూర్తి నివేదిక అందించాలని కోరారు. వర్షాల ధాటికి దెబ్బతిన్న వంతెనలు, కల్వర్టులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. చెరువులు, కుంటలు, కాలువ గట్లను పటిష్టపరిచేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. "అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. పాముకాటుకు ఉపయోగించే యాంటీ వీనం ఔషధాలను అన్ని ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచాలి. ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. తుపాను బాధితులు, మత్స్యకారులకు అవసరమైన నిత్యావసర సరకులను వెంటనే పంపిణీ చేయాలి" అని లోకేశ్ అధికారులను ఆదేశించారు.

### వాతావరణ మార్పులతో పెను ముప్పు..
## ఏటా లక్షల మంది బలి..

- మొదటి పేజి తరువాయి

వాతావరణ మార్పుల వల్ల సంభవిస్తున్న వరదలు, కరవు, కార్చిచ్చులు, అంటువ్యాధుల వ్యాప్తి వంటి తీవ్ర పరిణామాలను ఇది కళ్లకు కట్టింది. మానవ తప్పిదాల వల్ల పెరుగుతున్న గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలే ఈ దుస్థితికి కారణమని నివేదిక తేల్చిచెప్పింది. బ్రెజిల్‌లో నవంబర్‌లో జరగనున్న కాప్ 30 (%జుూ% 30) సదస్సుకు ముందు ఈ నివేదిక రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**ఆరోగ్య సంక్షోభమే: డబ్ల్యూహెచ్‌ఓ**

ఈ నివేదికపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%) స్పందించింది. "వాతావరణ సంక్షోభం అంటే ఆరోగ్య సంక్షోభమే. ఉష్ణోగ్రతల్లో పెరిగే ప్రతీ డిగ్రీ ప్రజల ప్రాణాలను, జీవనోపాధిని బలి తీసుకుంటోంది. ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే, వాతావరణ మార్పులను ఎదుర్కొనే చర్యలే మన ఆరోగ్యానికి గొప్ప అవకాశం. స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన ఆహారం, పటిష్ఠమైన ఆరోగ్య వ్యవస్థలతో మనం లక్షలాది ప్రాణాలను కాపాడుకోవచ్చు" అని డబ్ల్యూహెచ్‌ఓ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జెరెమీ ఫర్రార్ తెలిపారు.

**నివేదికలోని కీలక అంశాలు:**

2024లో సగటు ఉష్ణోగ్రతలు పారిశ్రామిక యుగం నాటి కంటే 1.5 డిగ్రీల సెల్సియస్ అధికంగా నమోదయ్యాయి.

2024లో ఒక సగటు వ్యక్తి 16 రోజుల పాటు ప్రమాదకరమైన వేడిని ఎదుర్కొన్నాడు. శిశువులు, వృద్ధులు 20 రోజులకు పైగా వడగాలులకు గురయ్యారు.

అధిక వేడి కారణంగా 2024లో ఏకంగా 640 బిలియన్ల పని గంటలు వృథా అయ్యాయని, దీనివల్ల 1.09 ట్రిలియన్ డాలర్ల ఉత్పాదకత నష్టం వాటిల్లిందని నివేదిక పేర్కొంది.

2024లో ప్రపంచంలోని 61 శాతం భూభాగం తీవ్ర కరువు బారిన పడింది. ఇది 1950ల సగటు కంటే 299 శాతం అధికం.

కార్చిచ్చుల వల్ల వెలువడిన కాలుష్యంతో 2024లో రికార్డు స్థాయిలో 1,54,000 మంది మరణించారు.

డెంగ్యూ వంటి అంటువ్యాధుల వ్యాప్తి గణనీయంగా పెరిగింది.

**శిలాజ ఇంధనాలపై ప్రేమ.. ఆరోగ్య వ్యవస్థలపై నిర్లక్ష్యం**

ఓవైపు వాతావరణ మార్పులతో ప్రజలు ప్రాణాలు కోల్పోతుంటే, మరోవైపు ప్రభుత్వాలు శిలాజ ఇంధనాలకు భారీగా సబ్సిడీలు ఇస్తున్నాయని నివేదిక తీవ్రంగా విమర్శించింది. 2023లో ప్రభుత్వాలు 956 బిలియన్ డాలర్లను శిలాజ ఇంధన సబ్సిడీలకే ఖర్చు చేశాయి. 15 దేశాలైతే తమ మొత్తం ఆరోగ్య బడ్జెట్ కంటే ఎక్కువగా ఈ సబ్సిడీలకే కేటాయించడం ఆందోళన కలిగించే విషయం. "శిలాజ ఇంధనాల వాడకాన్ని వేగంగా తగ్గించి, పునరుత్పాదక ఇంధన వనరుల వైపు మళ్లడమే తక్షణ కర్తవ్యం. దీనివల్ల కాలుష్యం, గ్రీన్‌హౌస్ వాయువులు తగ్గి ఏటా కోటి మంది ప్రాణాలను కాపాడవచ్చు" అని లాన్సెట్ కౌంట్‌డౌన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మెరీనా రోమనెల్లో సూచించారు.

## ఢిల్లీలో స్వేచ్ఛగా జీవిస్తున్నాను కానీ, ఆ దాడుల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకుంటున్నాను

- మొదటి పేజి తరువాయి

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా తెలిపారు. ఆ దేశంలో విద్యార్థుల ఆందోళనల కారణంగా ప్రధాని పదవి నుంచి దిగిపోయిన షేక్ హసీనా అనంతరం భారత్‌కు వచ్చారు. గత సంవత్సరం ఆగస్టు 5 నుంచి ఆమె ఢిల్లీలో నివసిస్తున్నారు. అప్పటి నుంచి పలుమార్లు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టిన ఆమె, బుధవారం మొదటిసారి మీడియా ముందుకు వచ్చారు.వచ్చే ఏడాది బంగ్లాదేశ్‌లో జరగనున్న జాతీయ ఎన్నికల్లో పోటీ చేస్తానని ఆమె స్పష్టం చేశారు. తమ పార్టీ పోటీ చేయకపోతే తమకు ఉన్న లక్షలాది మంది మద్దతుదారులు ఎన్నికలను బహిష్కరిస్తారని అన్నారు. భవిష్యత్తులో బంగ్లాదేశ్‌లో అధికారం చేపట్టడానికైనా లేదా ప్రతిపక్ష పాత్ర పోషించడానికైనా తమ పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు. బంగ్లాదేశ్‌లో రాజ్యాంగ పాలన, రాజకీయ స్థిరత్వం నెలకొనాలంటే తిరిగి తమ పార్టీ అధికారంలోకి రావాలని ఆమె అభిప్రాయపడ్డారు.దేశ భవిష్యత్తును ఏ ఒక్క కుటుంబం లేదా ఒక వ్యక్తి నిర్వహించాలని తాను భావించడం లేదని షేక్ హసీనా అన్నారు. తాను దేశం విడిచి వచ్చిన తరువాత తమ పార్టీ నేతలపై దాడులు చేయడం, తమ పార్టీపై నిషేధం విధించడం ద్వారా అక్కడి తాత్కాలిక ప్రభుత్వం తమ ఓటమిని అంగీకరించిందని అన్నారు. ఎన్నికల తర్వాత అధికారం చేపట్టే ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా ఎన్నికవ్వాలని ఆమె ఆకాంక్షించారు.యూనస్ ప్రభుత్వం తనపై చేసిన ఆరోపణలను షేక్ హసీనా ఖండించారు. తనను రాజకీయంగా బలహీనపరచడానికి ఆ ఆరోపణలు చేశారని తెలిపారు. తనపై అభియోగాలు నమోదు చేసే ముందు బంగ్లాదేశ్‌లోని కోర్టులు తనకు ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వలేదని, తన వాదనలు వినిపించడానికి కూడా అవకాశమివ్వలేదని ఆమె అన్నారు.

# ఏపీలో మొంథా తుపాను బీభత్సం...

మొంథా తీవ్ర తుపాను ఆంధ్రప్రదేశ్‌ను అతలాకుతలం చేసింది. బుధవారం తెల్లవారుజామున రాష్ట్ర తీరాన్ని దాటిన ఈ తుఫాను పెను విధ్వంసం సృష్టించింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, వేలాది ఇళ్లు, పంటలు, విద్యుత్ టవర్లు దెబ్బతిన్నాయి. తుపాను ధాటికి జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది.

భారీ గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కుండపోత వర్షాలకు వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో కోస్తా జిల్లాల్లోని అనేక గ్రామాలు, పట్టణాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలుచోట్ల రోడ్లపైకి వరద నీరు చేరడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి, నేలకొరిగిన చెట్లను, స్తంభాలను తొలగించే పనుల్లో నిమగ్నమయ్యాయి. ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.కాకినాడ, మచిలీపట్నం మధ్య నర్సాపురం సమీపంలో మొంథా తుపాను తీరాన్ని దాటినట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. ఆ తర్వాత క్రమంగా బలహీనపడి తీవ్ర వాయుగుండంగా, ఆపై వాయుగుండంగా మారింది. ఇది వాయవ్య దిశగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా పయనించి రాబోయే ఆరు గంటల్లో అల్పపీడనంగా బలహీనపడనుందని అధికారులు వెల్లడించారు.

**జిల్లాల్లో తీవ్ర నష్టం**

ఈ తుపాను కారణంగా కోస్తా జిల్లాల్లో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఒక్క కోనసీమ జిల్లాలోనే 20 వేల ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నదని వ్యవసాయ మంత్రి కె. అచ్చెన్నాయుడు తెలిపారు. విజయవాడలో భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. బాపట్ల జిల్లాలో ఓ పుణ్యక్షేత్రం వద్ద వరద నీటిలో చిక్కుకున్న 20 మందిని పోలీసులు సురక్షితంగా కాపాడారు.

పల్నాడు జిల్లా తిమ్మాపురం వద్ద కోల్‌కతా-చెన్నై జాతీయ రహదారి (NH-16)పైకి వరద నీరు చేరడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. కొండచరియలు విరిగిపడటంతో శ్రీశైలం ఘాట్ రోడ్డును అధికారులు మూసివేశారు. ప్రకాశం జిల్లా వెలిగొండ ప్రాజెక్టులోని రెండు టన్నెళ్లలోకి వరద నీరు చేరడంతో, అక్కడ పనిచేస్తున్న 200 మంది సిబ్బందిని సురక్షితంగా బయటకు తరలించారు. నంద్యాల జిల్లాలో కుందూ నది, మద్దిలేరు, చామ కాల్వ వాగులు పొంగిపొర్లుతున్నాయి.

**ప్రభుత్వ సహాయక చర్యలు, సీఎం పర్యటన**

ముఖ్యమంత్రి చంద్రబాబు కోనసీమ జిల్లాలోని ఉడెలరేవులో పర్యటించి, తుపాను నష్టాన్ని పరిశీలించారు. అనంతరం ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. అంతకుముందు మంత్రులు, జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, సహాయక చర్యలపై కీలక సూచనలు చేశారు. గత నాలుగు, ఐదు రోజులుగా సమర్థంగా చర్యలు తీసుకోవడం వల్లే నష్టాన్ని తగ్గించగలిగామని ఆయన పేర్కొన్నారు.మరోవైపు, ప్రభుత్వం బాధితులను ఆదుకునేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న వారికి ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున ఆర్థిక సాయం అందించనుంది. ఒక కుటుంబంలో ముగ్గురి కంటే ఎక్కువ సభ్యులుంటే గరిష్ఠంగా రూ.3,000 అందిస్తారు. మొత్తం 75,000 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. వీరితో పాటు మత్స్యకారుల కుటుంబాలకు 25 కిలోల బియ్యం (చేనేత, మత్స్యకారులకు 50 కిలోలు), కిలో కందిపప్పు, లీటరు పామాయిల్, కిలో చొప్పున ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, చక్కెరను ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

**మొంథా బీభత్సంపై సీఎం చంద్రబాబు సమీక్ష... మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు**

మొంథా తుపాను సృష్టించిన బీభత్సం నుంచి ప్రజలను, రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది. పంట నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలతో ఐదు రోజుల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది వేగంగా నష్టాన్ని అంచనా వేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అదే సమయంలో, తుపాను కారణంగా మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం అందించనున్నట్లు ప్రకటించారు. బుధవారం ఉదయం తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, ప్రజల ఇబ్బందులను స్వయంగా తెలుసుకున్న ముఖ్యమంత్రి, సాయంత్రం సచివాలయంలోని ఆర్టీజీ కేంద్రంలో ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయక, పునరుద్ధరణ చర్యలపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

**భారీగా పంట నష్టం.. ప్రాథమిక అంచనాలు వెల్లడి**

సమావేశంలో అధికారులు తుపాను వల్ల జరిగిన నష్టాన్ని ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 304 మండలాల్లోని 1,825 గ్రామాల్లో సుమారు 87 వేల హెక్టార్లలో పంటలకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేశామని తెలిపారు. ఇందులో 59 వేల హెక్టార్లకు పైగా వరి పంట నీట మునిగిందని, ప్రత్తి, మొక్కజొన్న, మినుము వంటి ఇతర పంటలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా 78,796 మంది రైతులు నష్టపోయారని, 42 పశువులు కూడా మృత్యువాత పడ్డాయని వివరించారు. అయితే ఇది కేవలం ప్రాథమిక అంచనా మాత్రమేనని, క్షేత్రస్థాయిలో వాస్తవ నష్టం ఇంకా ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడ్డారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, వ్యవసాయ శాస్త్రవేత్తలు వెంటనే దెబ్బతిన్న పొలాలను సందర్శించి, పంటలను కాపాడుకునే మార్గాలపై రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని నిర్దేశించారు.

**విద్యుత్, రవాణా పునరుద్ధరణే లక్ష్యం**

సహాయక చర్యల పురోగతిని అడిగి తెలుసుకున్న చంద్రబాబు, విద్యుత్ సరఫరా, రహదారుల పునరుద్ధరణ పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. బుధవారం రాత్రికి అన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని, గురువారం నాటికి దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు పూర్తి చేయాలని గడువు విధించారు. ఈ పనుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏపీఎస్ ఆర్టీసీ బస్సు సర్వీసులను యథావిధిగా కొనసాగించాలని సూచించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ.. కూలిపోయిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తున్నామని, ఫీడర్లను పునరుద్ధరిస్తున్నామని తెలిపారు.

**ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి.. కలెక్టర్‌పై అసహనం**

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య పనులు ముమ్మరం చేయాలని, ఎక్కడా నీరు నిలిచిపోకుండా డ్రైనేజీలను శుభ్రపరచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న ప్రతి కుటుంబానికి గురువారం నాటికల్లా బియ్యం, నిత్యావసర సరుకులు అందజేయాలని స్పష్టం చేశారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని, డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా రూరల్ వాటర్ సప్లయ్ అధికారులు చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

ఈ సందర్భంగా ఒంగోలు పట్టణంలోని పలు కాలనీలు నీట మునగడంపై ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు పనితీరుపై ముఖ్యమంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పాలనా వైఫల్యాలు పునరావృతం కావొద్దని, విపత్తుల నిర్వహణలో పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. ప్రతి జిల్లా ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు.

**భారీ ఎత్తున సహాయక చర్యలు**

మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలోని 249 మండలాలు, 1,434 గ్రామాలు, 48 మున్సిపాలిటీల్లోని దాదాపు 18 లక్షల మంది ప్రజలు ప్రభావితమయ్యారు. ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యగా 1,209 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, 1.16 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది. తుపాను కారణంగా రాష్ట్రంలో 380 కిలోమీటర్ల పంచాయతీరాజ్ రహదారులు, 14 వంతెనలు, కల్వర్టులు దెబ్బతినడంతో రూ. 4.86 కోట్ల నష్టం వాటిల్లింది. అలాగే 2,294 కిలోమీటర్ల ఆర్ అండ్ బీ రోడ్లకు రూ. 1,424 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు అంచనా. గ్రామీణ నీటి సరఫరా విభాగానికి రూ. 36 కోట్లు, జలవనరుల శాఖకు రూ. 16.45 కోట్ల నష్టం జరిగింది. సహాయక చర్యల్లో భాగంగా 3,175 మంది గర్భిణీలను ఆసుపత్రులకు తరలించగా, 2,130 వైద్య శిబిరాలు నిర్వహించారు. రహదారులపై విరిగిపడిన 380 చెట్లను తొలగించి రవాణాకు అంతరాయం లేకుండా చేశారు. తుపాను తీరం దాటడంతో వర్షాలు తగ్గుముఖం పట్టాయని, ప్రభుత్వ చర్యలపై ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తమవుతోందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## లొంగిపోయిన 21 మంది మావోలు... రెడ్ కార్పెట్ స్వాగతం పలికిన అధికారులు

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు వ్యతిరేక కార్యాచరణలో భద్రతా బలగాలకు భారీ విజయం లభించింది. ఉత్తర బస్తర్ ప్రాంతంలో బుధవారం 21 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో 13 మంది మహిళలు, 8 మంది పురుషులు ఉన్నారు. తమ వెంట తెచ్చిన ఏకే-47, ఇన్సాస్, ఎస్ఎల్ఆర్ వంటి 18 అత్యాధునిక ఆయుధాలను వారు పోలీసులకు అప్పగించారు.జంగిల్‌వార్ కాలేజీలో జరిగిన ఈ లొంగుబాటు కార్యక్రమాన్ని అధికారులు ప్రత్యేకంగా నిర్వహించారు. జనజీవన స్రవంతిలోకి వస్తున్న మావోయిస్టులకు రెడ్ కార్పెట్ పరిచి స్వాగతం పలికారు. పునరావాసం కల్పించి తిరిగి సమాజంలోకి ఆహ్వానించాలనే ప్రభుత్వ కొత్త వ్యూహానికి ఇది అద్దం పడుతోంది. బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ స్వయంగా లొంగిపోయిన వారికి రాజ్యాంగ ప్రతులను బహూకరించి, ప్రజాస్వామ్య వ్యవస్థలోకి వారిని ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఐజీ సుందర్‌రాజ్ మాట్లాడుతూ, "ఈరోజు ఉత్తర బస్తర్ ప్రాంతానికి చెందిన 21 మంది నక్సలైట్లు లొంగిపోయారు. వారిని సమాజంలోని అన్ని వర్గాల తరఫున మేము స్వాగతిస్తున్నాం. ఇంకా మిగిలి ఉన్న మావోయిస్టులు కూడా హింసను వీడి జనజీవన స్రవంతిలో చేరాలని విజ్ఞప్తి చేస్తున్నాం. లొంగిపోయిన వారికి ప్రభుత్వ పాలసీ ప్రకారం రక్షణ కల్పిస్తాం. ఒకవేళ ఆయుధాలు వదిలిపెట్టకపోతే, భద్రతా బలగాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని స్పష్టం చేశారు.

ఈ నెలలో ఎన్‌కౌంటర్లకు బదులుగా లొంగుబాట్లను ప్రోత్సహించాలన్న ప్రభుత్వ వ్యూహం సత్ఫలితాలనిస్తోంది. హింసను వీడేవారికి అండగా ఉంటామని, ప్రతిఘటించే వారిపై కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వం స్పష్టమైన సందేశం పంపుతోంది. ఈ నెల ప్రారంభంలోనే జగదల్‌పూర్‌లో 208 మంది మావోయిస్టులు 109 ఆయుధాలతో లొంగిపోయిన విషయం

తెలిసిందే.మావోయిస్టు అగ్రనాయకత్వం కూడా తీవ్రంగా బలహీనపడిందని ఐజీ సుందర్‌రాజ్ వివరించారు. "ఒకప్పుడు మావోయిస్టు పొలిట్‌బ్యూరో, సెంట్రల్ కమిటీలో 45 మంది సభ్యులు ఉండేవారు. 2025 ప్రారంభానికి ఆ సంఖ్య 18కి పడిపోయింది. ప్రస్తుతం కేవలం 6 నుంచి 7 మంది మాత్రమే మిగిలి దక్షిణ బస్తర్ అడవుల్లో దాక్కున్నారు" అని ఆయన తెలిపారు. లొంగిపోవడానికి ఇంకా సమయం ఉందని, లేదంటే డీఆర్‌జీ వంటి భద్రతా బలగాలు ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు.

# ఓట్లు వేస్తామంటే మోదీ డ్యాన్స్ కూడా చేస్తారు

బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రచార వేగాన్ని పెంచారు. బుధవారం నాడు ముజఫర్‌పూర్‌లోని సక్రా నియోజకవర్గంలో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎన్డీయే ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాని మోదీకి ప్రజల బాధల కన్నా ఓట్లే ముఖ్యమని ఆయన ఆరోపించారు.వర్షంలోనూ ప్రసంగాన్ని కొనసాగించిన రాహుల్ గాంధీ, "నరేంద్ర మోదీకి ఓట్లు తప్ప మరేదీ పట్టదు. మీరు ఓటు వేస్తామని చెప్పండి, ఆయన వేదికపై డ్యాన్స్ చేయమన్నా చేస్తారు. ఓట్లు పొందడానికి ఆయన ఏదైనా చేయగలరు" అని ఎద్దేవా చేశారు. రాజకీయ లబ్ధి కోసం ప్రధాని మోదీ మతపరమైన మనోభావాలను వాడుకుంటున్నారని రాహుల్ ఆరోపించారు. "ఛట్ పూజ సమయంలో ప్రజలు యమునా నదిలో స్నానాలు చేస్తూ పూజలు చేస్తుంటే, మోదీ మాత్రం తన కోసం ప్రత్యేకంగా నిర్మించుకున్న స్విమ్మింగ్ పూల్‌లో స్నానం చేశారు. దీన్నిబట్టి బీహార్ ప్రజల విశ్వాసాలతో ఆయనకు సంబంధం లేదని, కేవలం మీ ఓట్లు మాత్రమే కావాలని స్పష్టమవుతోంది" అని విమర్శించారు.ప్రధాని మోదీ పేదల కోసం కాకుండా పారిశ్రామికవేత్తల కోసమే పనిచేస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. "ఎన్నికల తర్వాత నరేంద్ర మోదీ రైతులు లేదా పేదలతో కనిపించరు. ఆయన చిన్న పరిశ్రమలను నాశనం చేసి, కేవలం పారిశ్రామికవేత్తలకే లబ్ధి చేకూరుస్తున్నారు. మా కల 'మేడ్ ఇన్ చైనా' కాదు, 'మేడ్ ఇన్ బీహార్' వస్తువులను చూడటం" అని అన్నారు.ఈ సభలో రాహుల్ గాంధీతో పాటు మహాకూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వీ యాదవ్, వికాశ్‌శీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) అధినేత ముఖేశ్ సహానీ కూడా పాల్గొన్నారు. పేదలు, వెనుకబడిన వర్గాలను మోసం చేసిన ఎన్డీయే 'డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని' కూకటివేళ్లతో పెకలించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల బీహార్‌లో విద్య, ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయని రాహుల్ అన్నారు. "బీహార్‌లో విద్యకు అర్థం లేకుండా పోయింది. పేపర్ లీక్‌లు కష్టపడి చదివిన యువత భవిష్యత్తును నాశనం చేశాయి. బీహారీలు అప్పులు చేసి విద్య, ఉద్యోగాల

కోసం వలస వెళ్లాల్సి వస్తోంది. ఢిల్లీలోని ఎయిమ్స్ ఫ్లైఓవర్ కింద వారు బతుకు పోరాటం చేయడం మనం చూడవచ్చు," అని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి, సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు."మేం కులగణన డిమాండ్ చేశాం, కానీ మోదీ, బీజేపీ మౌనంగా ఉన్నాయి. వారు సామాజిక న్యాయానికి వ్యతిరేకం. నితీశ్ కుమార్ పూర్తిగా బీజేపీ నియంత్రణలో ఉన్నారు. ఈ ప్రభుత్వాన్ని మార్చాల్సిన సమయం వచ్చింది. మేం ప్రతి కులానికి, ప్రతి మతానికి ప్రాతినిధ్యం వహించే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. ఐదేళ్లలో బిహార్‌లో దేశంలోనే అత్యుత్తమ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తాం" అని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

## రఫేల్ యుద్ధ విమానంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము...

- మొదటి పేజి తరువాయి

భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో కీలక పాత్ర పోషించిన రఫేల్ జెట్‌లో రాష్ట్రపతి ప్రయాణించడం ప్రాధాన్యత సంతరించుకు ంది. భారత వాయుసేన కు చెందిన యుద్ధ విమానంలో ఆమె ప్రయాణించడం ఇది రెండోసారి.ఈ సార్టీకి ముందు రాష్ట్రపతి ముర్ము గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఇండియన్ ఎయిర్ ఫోర్స్ పైలట్ యూనిఫాం, హెల్మెట్ ధరించి విమానం ఎక్కేందుకు సిద్ధమయ్యారు. విమానం టేకాఫ్ అయ్యే ముందు ఆమె అభివాదం చేశారు. ఈ కార్యక్రమంలో ఎయిర్ చీఫ్ మార్షల్ ఏ.పి. సింగ్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. త్రివిధ దళాల సర్వ సైన్యాధ్యక్షురాలిగా ఉన్న ద్రౌపది ముర్ము, గతంలో 2023 ఏప్రిల్ 8న అసోంలోని తేజ్‌పూర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానంలో ప్రయాణించారు. ఈ ఘనత సాధించిన మూడో రాష్ట్రపతిగా, రెండో మహిళా రాష్ట్రపతిగా ఆమె నిలిచారు. ఇంతకుముందు మాజీ రాష్ట్రపతులు ఏపీజే అబ్దుల్ కలాం (2006), ప్రతిభా పాటిల్ (2009) కూడా సుఖోయ్-30 విమానాల్లో ప్రయాణించారు.ఫ్రాన్స్‌కు చెందిన దసో ఏవియేషన్ సంస్థ తయారు చేసిన రఫేల్ యుద్ధ విమానాలను 2020 సెప్టెంబర్‌లో అంబాలా వైమానిక స్థావరంలో అధికారికంగా వాయుసేనలోకి ప్రవేశపెట్టారు. 2020 జులైలో ఫ్రాన్స్ నుంచి వచ్చిన తొలి ఐదు విమానాలను 17వ స్క్వాడ్రన్ 'గోల్డెన్ యారోస్'లో చేర్చారు. సుమారు 22 ఏళ్ల తర్వాత భారత వాయుసేనలోకి దిగుమతి చేసుకున్న తొలి యుద్ధ విమానం రఫేల్ కావడం విశేషం.

### మోదీ మంచివాడే...
## కానీ కఠినమైన వ్యక్తి

- మొదటి పేజి తరువాయి

సంతకాలు చేస్తామని ప్రకటించారు. ఇదే సందర్భంలో భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానని, అందుకు మోదీ కఠిన వైఖరే కారణమని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు."భారత్, పాకిస్థాన్‌ల విషయానికొస్తే... నేను భారత్‌తో వాణిజ్య ఒప్పందం చేసుకుంటున్నాను. నాకు ప్రధాని మోదీపై గొప్ప గౌరవం, ప్రేమ ఉన్నాయి. మా మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి" అని ట్రంప్ పేర్కొన్నారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగినప్పుడు తాను మోదీకి ఫోన్ చేసి, "మీరు పాకిస్థాన్‌తో యుద్ధం ప్రారంభిస్తే మేం మీతో వాణిజ్య ఒప్పందం చేసుకోలేం" అని చెప్పినట్లు ట్రంప్ గుర్తుచేసుకున్నారు. "మోదీ చూడటానికి మంచి వ్యక్తి అయినా, ఆయన చాలా కఠినమైనవారు. యుద్ధం చేసి తీరుతామన్నారు. అయితే నా మాటలు విన్న రెండు రోజులకే మోదీ, షెరీఫ్ నాతో మాట్లాడి యుద్ధాన్ని ఆపేశారు" అని ట్రంప్ వివరించారు.కొంతకాలంగా ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చల్లో ప్రతిష్టంభన నెలకొంది. భారత్ రష్యా నుంచి చమురు కొనడం, అమెరికా భారత ఉత్పత్తులపై అధిక టారిఫ్‌లు విధించడం వంటి అంశాలు చర్చలకు అడ్డంకిగా మారాయి. అయితే ఇటీవల ట్రంప్, మోదీ ఫోన్‌లో మాట్లాడిన తర్వాత ఈ వివాదాలు పరిష్కారమైనట్లు తెలుస్తోంది. అమెరికా టారిఫ్‌లను 16 శాతానికి తగ్గించడానికీ, బదులుగా భారత్ రష్యా చమురు కొనుగోళ్లను తగ్గించుకోవడానికీ అంగీకరించినట్లు సమాచారం.

## యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలి

- మొదటి పేజి తరువాయి

వరద ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలన్నారు. తుపాను బలహీనపడినా భారీ వర్షాలు ఉన్నందున ప్రజలను సురక్షిత ప్రదేశాల్లోనే ఉంచాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, వసతి కల్పించాలని స్పష్టం చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టాక పారిశుధ్య కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈదురు గాలులు, భారీ వర్షాల మూలంగా కలిగిన నష్టంపై వివరాలు తెలుసుకున్నారు. ప్రకాశం జిల్లాలో గుండ్లకమ్మ, నెల్లూరు జిల్లాలో పెన్నా నది, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయిని.. ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# మోంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వరి, మిరపను పరిశీలిస్తున్న ఏఓ చెన్నారెడ్డి



**సీతారాంపురం పెన్ పవర్ అక్టోబర్ 29**

సీతారామపురం మండలంలో మోంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలతో దెబ్బతిన్న,వరి,మిరప,బెండ పంటలను వ్యవసాయ శాఖ ఏవో చెన్నారెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 190 ఎకారాలలో వరి పంటలను సాగుచేశారని మోంథా తుఫాన్ కారణంగా 60 ఎకరాల్లో నీట మునిగి వరి పంట దెబ్బతినడం జరిగింది తెలిపారు.వరి పొలాల్లో నీరు లేకుండా చూసూకోవాలి సూచించడం జరిగిందని చెప్పారు. పంటపొలాల్లో నీరు అధికంగా ఉండి పూర్తిగా పంట నష్టపోయిన ప్రతి ఒక్క రైతుల ప్రాథమిక అంచనాలను నమోదు చేసుకొని నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈవో సుధీర్ కుమార్, ఏఈవోలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మ్ గేట్ పాలడెయిరీ వ్యర్థాలతో కలుషితమైన చెరువులు

## రసాయనాల దెబ్బతో మృతి చెందిన చేపలు,పాములు







**పలమనేరు,పెన్ పవర్,అక్టోబరు 29,**

గంగవరం మండలంలోని ఒక ప్రైవేటు పాల డెయిరీ కారణంగా పలు చెరువులు కలుషితంగా మారాయి.ఆ డెయిరీ నుంచి వెలువడే రసాయనలతో కూడిన కలుషిత నీరు చెరువులకు చేరడంతో చేపలు మరియు పాములు మృతి చెందాయి.దీంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి తక్షణమే స్పందించి బుధవారం గంగవరం మండలం లోని పసుపత్తూరు పంచాయతీ నందున్న చెరువులను మండల నాయకులు, అధికారులతో కలసి పరిశీలించారు.ఇక్కడ ఇండస్ట్రియల్ ప్రాంతంలోని ఫార్మ్ గెట్ డెయిరీ వ్యర్థాల కారణంగా వనపకుంట, తూముగుంట,కమ్మ వాళ్ళకుంట చెరువులలో నీరు కలుషితమై చేపలు మృతి చెందినట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు.దీంతో అధికారుల అలసత్వంపై తీవ్రఅగ్రహానికి గురైన ఆయన అధికారులను అప్రమత్తం చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.చెరువులలో కలుషితమైన నీటిని ప్రజలు వినియోగించ కుండా చూడాలని అదేవిధంగా పశువులు ఇతర జంతువులు నీటిని తాగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఇక అదే విధంగా చెరువులలో నీరు కలుషితం కావడానికి కారణమైన బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని పొల్యూషన్ కంట్రోల్, ఫిషరీస్ రెవిన్యూ మరియు ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు.మరోవైపు ఇప్పటిదాకా జరిగిన నష్టాన్ని అంచనా వేసి బాధ్యుల నుంచి రాబట్టాలని అధికారులకు తెలిపారు. భవిష్యత్తులో తిరిగి ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరో వైపు చెరువు కట్టలు,సప్లై ఛానల్ కు సంబంధించి వివరాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. సమస్యను అధికారులు త్వరగా పరిష్కరిస్తారని అంతవరకు పంచాయతీ వాసులు కలుషితమైన నీటిని వాడకుండా అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన వారిని కోరారు.ఇందులో ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, తహసిల్దార్ రేఖారెడ్డి, ఇరిగేషన్ డిఈ చౌక్లా నాయక్,ఏఈలు లక్ష్మీనారాయణ,దేదీప్య, సర్వేయర్ రవి, అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిషరీష్ పయనిలతో పాటు గంగవరం మండల టీడీపీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్,కార్యదర్శి ప్రతాప్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ ప్రసాద్ నాయుడు,నాయకులు భాస్కర్ రెడ్డి,గిరిధర్ గోపాల్,సోము,రెడ్డి శేఖర్,రెడ్డప్ప,శీన, హేమగిరి తదితరులున్నారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ.

## బైకు ఢీకొనడంతో చికిత్స పొందుతూ ప్రాణాలను వదిలేసిన పుల్లయ్య.







**సూళ్లూరుపేట, పెన్ పవర్, అక్టోబర్ 29**

అక్టోబర్ 29తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలోని శేష సాయి కళ్యాణ మండపం ఎదురుగా ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ క్యాంపు కార్యాలయం సమీపంలో నేషనల్ హైవే రోడ్డు దాటుతున్న మన్నే ముత్తూరు పంచాయతీ గంపల కండ్రిగ గ్రామానికి చెందిన పల్లికొండ పుల్లయ్య అనే వ్యక్తి హైవేపై నడిచి వెళ్తుండగా నాయుడుపేట వైపు మోటార్ బైకు పై ఇద్దరు వ్యక్తులు అతి వేగంలో వస్తు ఢీకొనడంతో తీవ్రంగా రక్త గాయాలతో గాయపడ్డాడు..సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయ శ్రీ వెంటనే స్పందించి రోడ్డుమీద రక్తపు మడుగులో పడి ఉన్న వ్యక్తిని స్వయంగా ఎమ్మెల్యే దగ్గరుండి హాస్పిటల్ కి తరలించారు.. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తీవ్రంగా గాయపడ్డ పల్లికొండ పుల్లయ్య మరణించాడు. సమాచారం తెలుసుకున్న సూళ్లూరుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మొంథా తుఫాను ప్రభావంతో ఉధృతంగా ప్రవహిస్తున్న మర్రి ఊట్ల రిజర్వాయర్... స్వామి చెరువు...







**సీతారాంపురం పెన్ పవర్ అక్టోబర్ 29**

మొంథా తుఫాను ప్రభావంతో సీతారామపురం మండల వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షావల కారణంగా వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు, కుంటలు,చెక్ డ్యాంలు జల కళ సంతరించుకుంది.చెరువులకు పుష్కలంగా నీరు చేరింది.మండలంలోని స్వామి చెరువు, మర్రివూట్ల రిజర్వాయర్ అలుగు పారుతుండగా, పడిమిరొంపిదొడ్ల దున్నపోతుల వాగు ,దెవిశెట్టిపల్లి వాగు,పడమటి రొంపిదొడ్ల పిల్లపేరు వాగు పొంగి పొర్లుతుండటంతో గ్రామాలకు రాకపోకలు నిలిచియాయి. మరి ఓట్ల రిజర్వాయర్కు అక్కడక్కడ మరమ్మత్తులు నోచుకోవడం లేదు. వరద ఉధృతి ఎక్కువ అవ్వడంతో కల్వర్టులు దెబ్బతిన్నాయి. వీటి మరమ్మతులు బాగు చేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# వై ఎస్ ఆర్ సి పి పార్టీ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ప్రైవేట్ కర్ణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ...





**పెళ్లకూరు, పెన్ పవర్, అక్టోబర్ 29**

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం చింతపూడి, పుల్లూరు, ముమ్మారెడ్డిగుంట గ్రామాలలో ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం, యువజన విభాగ అధ్యక్షులు సాగి జితేంద్ర ఆధ్వర్యంలో... ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి... సూళ్లూరుపేట నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ కిలివేటి సంజీవయ్య, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తూ వారి సంతకాలు సేకరిస్తూ సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం మరియు పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలన్న సంకల్పంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి పాలనలో కేవలం రెండేళ్లు 17 మెడికల్ కాలేజీలనిర్మాణ చేపట్టినారు. అందులో ఐదు కాలేజీలలో అడ్మిషన్ కూడా ప్రారంభమయ్యాయని మరియు రెండు పూర్తి దశకు చేరుకున్నాయని తెలిపారు. మిగిలిన 10 మెడికల్ కాలేజీల కోటాను ప్రభుత్వం పూర్తి చేసి పేదలకు అందుబాటులో కి తీసుకురావలసింది పోయి వాటిని ప్రవేట్ పరం చేసేందుకు పొందుతున్న కుట్రలు అన్ని ఇన్ని కావు అన్నారు. చంద్రబాబు కి ఎంత కరెక్ట్ గా చులకన అర్థం కావడం లేదు అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో పూర్తి వైపల్లు ప్రభుత్వం మెడికల్ కాలేజీలు పూర్తి చేయడం నిర్ణయం ఇసుతున్నారని మండిపడ్డారు. కామిరెడ్డిసత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ... ఎస్ఆర్సిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా 17 మెడికల్ కళాశాలను 8500 కోట్లు ఖర్చు చేసి నిర్మించిన కళాశాలను కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ప్రైవేట్ వారికి మెడికల్ కళాశాల కట్టబెట్టాలని చూస్తున్నారు. వలన సామాన్య ప్రజలు నష్టపోతారని ప్రభుత్వా నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ జరిపి గవర్నర్కు అందజేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కూటమి ప్రభుత్వం రావడం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి లేదు పేదవారికి వైద్యం అందించే ఆరోగ్యశ్రీ అందుబాటులో ఇలా చంద్రబాబు నాయుడు ఉన్నవి ఎగ్గొడుతున్నాడని కావున కూటమి ప్రభుత్వం పాలన దానాన్ని తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోలం రెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పిటిసి నన్నం ప్రిస్కిల్లా, యువజన విభాగ అధ్యక్షులు సాగి జితేంద్ర, శ్రీపురంముని రాజా, రమణారెడ్డి, బీసీసెల్ అధ్యక్షులు దయ కృష్ణ,బండి బాలు, యాళ్ళు మోహన్, అట్ల కృష్ణయ్య, మల్లం సురేష్, మునిరత్నం, మూర్ర తోటి గణేష్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మలేదేవ్ బ్రిడ్జి గుర్రపు చెట్లను చెత్తను తొలగిస్తున్న 17వ వార్డు కౌన్సిలర్



**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ అక్టోబర్ 29**

మున్సిపాలిటిలో కనిగిరి రిజర్వాయర్ మొక్క కెపాసిటీ దాటుతున్నం దున ముందస్తు చర్యల్లో భాగంగా నీటిని మలిదేవి కాలువకు పైడేరు కాలువకు విడుదల చేశారు అందువలన మళిదేవి కాలవ పై ఉన్న బ్రిడ్జి కు చెత్తను గుర్రప్ప చెట్లు బ్రిడ్జికి ఆడంపడటంవల్ల 17వ వార్డు కౌన్సిలర్ తాళ్ల వైష్ణవి తాళ్ల నరసింహ స్వామి పంచాయతీ సిబ్బందితో కలిసి తొలగించటం జరిగింది ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తాళ వైష్ణవి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


# అధికారులు బాగా పనిచేశారు

## శ్రీకాళహస్తి ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి , పెన్ పవర్ ,అక్టోబర్ 29 :**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అధికంగా వర్షాలు కురిశాయని.. అధికారులు చాలా బాగా పనిచేశారని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కొనియాడారు. మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ,రాత్రి, పగలు అనే తేడాలేకుండా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం నిర్వాసితులకు 25 కేజీల బియ్యం, రూ.3 వేలు అందజేస్తుందన్నారు. తాను పలు గ్రామాలను పరిశీలించి 10 కేజీల బియ్యాన్ని అందజేశానని తెలిపారు.





# కీలపట్లకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించండి



**పలమనేరు,పెన్ పవర్, అక్టోబరు 29**

గంగవరం మండలంలోని కీలపట్ల గ్రామానికి ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలని జనసేన పార్టీ నాయకులు పట్టణంలోని ఆర్టీసీ డిపో మేనేజర్ అల్తాఫ్ ను బుధవారం కోరారు. ఈసందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ.. తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీకీలపట్ల కోనేటి రాయస్వామి వారిని దర్శించుకోవడానికి ప్రతిరోజు అనేకమంది భక్తులు మరియు ప్రత్యేకమైన పర్వదినాలలో 4వేల నుంచి 5వేల మంది భక్తులు స్వామిని దర్శించుకుంటూ ఉంటారన్నారు.ఈ గ్రామానికి చేరుకోవడానికి బస్సు సౌకర్యం మాత్రం లేదన్నారు.గంగవరం, బీడీ కాలనీ,డ్రైవర్స్ కాలనీ,నలసానిపల్లి, తట్టిమిట్ట,కొత్తపల్లి, పాతకీలపట్ల మీదుగా కీలపట్లను చేరుకోవాలసి వస్తుందని అన్నారు.ఈ మార్గంలో ప్రతిరోజు వందల మంది, విద్యార్థులు,దినసరి కూలీలు ప్రయాణిస్తూ ఉంటారన్నారు. ప్రధానంగా భక్తులు ఇబ్బంది పడుతున్నారని,ఈ సమస్యను గ్రహించి నటువంటి జనసేన చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి పూల చైతన్య మోహన్ మరియు గంగవరం మండల అధ్యక్షులు చంద్ర కీలపట్ల జనసేన కన్వీనర్ విజయ్ ద్వారా విషయాన్ని పలమనేరు ఆర్టీసీ డిపో మేనేజర్ దృష్టికి తీసుకొని వచ్చామని,కావున వెంటనే ఒక బస్సునైనా ఏర్పాటు చేయవలసిందిగా డిఎమ్ ను కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విజయ్,లోక, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు పోలీసులను అభినందిన జిల్లా యస్.పి. డా. అజిత వేజెండ్ల





**వెంకటాచలం, (పెన్ పవర్) అక్టోబర్ 29**

తుఫాన్ ప్రభావిత జిల్లాల్లోని జాతీయ రహదారులలో ప్రయాణించే భారీ వాహనాలను, .28.10.2025 మంగళవారం రాత్రి 7 గంటల నుండి నిలుపుదల చేయాలని జిల్లా యస్.పి. ఇచ్చిన ఆదేశాల మేరకు, దగదర్తి నుండి కావలి టోల్ ప్లాజా వరకు, వెంకటాచలం, బుచ్చి, డీసీ పల్లి టోల్ ప్లాజా తదితర ప్రదేశాలలో వాహనాలను నిలుపుదల చేసిన కావలి, వెంకటాచలం, బుచ్చి, ఆత్మకూరు పోలీసులు. తుఫాను కారణంగా ఏర్పడిన ప్రతికూల పరిస్థితుల్లో జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న ప్రయాణికుల భద్రతను నిర్ధారించడానికి అత్యవసర చర్యలు తీసుకున్నారు. తుఫాను వల్ల రహదారి ప్రమాదాలు మరింత పెరిగే అవకాశం ఉండడంతో, రాత్రి 7 గంటల నుండి ఉదయం 4 గంటల వరకు భారీ వాహనాలను నిర్దిష్ట సురక్షిత ప్రాంతాల్లో తాత్కాలికంగా నిలుపుదల చేసి గస్తీ ఏర్పాటు చేసిన పోలీసులు. ఇది ప్రయాణికులు మరియు డ్రైవర్ల సురక్షితమైన ప్రయాణాన్ని నిర్ధారించడానికి తీసుకున్న ప్రత్యేక చర్య. వాతావరణ పరిస్థితులు మెరుగుపడిన తర్వాత, ఉదయం 4 గంటలకు వాటిని క్షేమంగా తదుపరి గమ్యస్థానాలకు పంపించడం జరిగింది. ప్రైవేటు మరియు వాణిజ్య వాహనాలను సురక్షితమైన ప్రదేశాల్లో వాహనాలు నిలుపుదల చేయించి, వారికి కనీస సౌకర్యాలు అందించిన పోలీసులు. రాత్రంతా హైవే మీద ఉండి వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించారు.ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయడమే కాకుండా, ట్రాఫిక్ నియంత్రణ చేసారు.

వాహనాలను నిలుపుదల చేసిన అడిషనల్ యస్.పి.(అడ్మిన్) శ్రీమతి సిహెచ్ సౌజన్య ని, రూరల్ డీఎస్పీ గట్టమనేని శ్రీనివాసరావుని, కావలి డీఎస్పీ శ్రీధర్ ని, కావలి రూరల్, కావలి సర్కిల్, వెంకటాచలం, బుచ్చి, ఆత్మకూరు పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని జిల్లా యస్.పి. అభినందించారు.

## రైతుల పరిస్థితి భయంకరంగా ఉంది : మాజీ ఎంపీ



**శ్రీకాళహస్తి , పెన్ పవర్ ,అక్టోబర్ 29**

కూటమి ప్రభుత్వంలో రైతుల పరిస్థితి భయంకరంగా ఉందని మాజీ ఎంపీ చింతామోహన్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. రైతులు చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితిలో ఉన్నారని వెల్లడించారు. శ్రీకాళహస్తి ఆలయంలో చెప్పులు, సెల్ ఫోన్ కౌంటర్లలో పక్కనుండి నిలువు దోపిడీ చేస్తున్నారన్నారు. ఏర్పేడు మండలంలో 20వేల ఎకరాల భూమిని బడా నాయకులు కబ్జా చేశారని ఆయన ఆరోపించారు.

## అంటువ్యాధులపై ప్రజల అప్రమత్తంగా ఉండాలి....

**పెళ్లకూరు, పెన్ పవర్, అక్టోబర్ 29**

మొంథా తుఫాను వల్ల గ్రామాల లోని ప్రజలు అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రావులపాడు పంచాయతీ జుమానుగుంట ఎస్టి కాలనీ నందు వైద్య శిబిరము పెళ్లకూరు ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ హెచ్ పి దేవి మాట్లాడుతూ గత వారంగా కురిసిన భారీ వర్షాలు కారణంగా కలుషితమైన నీరు కలుస్తమైన ఆహారం తీసుకోవడం వల్ల ప్రజలకు డయేరియా టైఫాయిడ్ మలేరియా వంటి రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ప్రజలకు ఆమె పలు సూచనలు చేశారు. వేడి చేసిన నీరు తాగాలని, బయట తినుబండారాలు తినకూడదని ఈ సందర్భంగా తెలిపారు. ఇళ్ల చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకూడదన్నారు. అలా నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెంది డెంగ్యూ మలేరియా వంటి రోగాల బారిన పడతారని తెలియజేశారు. పది నుంచి 15 రోజుల్లో లోపల డెలివరీ అయ్యే గర్భవతులను పెళ్లకూరు ఆసుపత్రికి ముందస్తుగా తరలించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి దేవి, ఏఎన్ఎంలు లలిత, శారద, హెల్త్ అసిస్టెంట్ సతీష్,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో మాజీ ఎమ్మెల్యే పర్యటన









**శ్రీకాళహస్తి , పెన్ పవర్ , అక్టోబర్ 29**

మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని అబ్బాభట్లపల్లి అరుంధతి వాడా,ముళ్ళపూడి ఎస్టి కాలనీ,పోలి ఎస్టి కాలనీలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పర్యటించి ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి వర్షం కారణంగా దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. మొంథా తుఫాన్ కారణంగా పంటను నష్టపోయిన రైతులకు అలాగే ఇల్లు పోగొట్టుకున్న వారికి తక్షణమే ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే గత 15 రోజుల నుండి కురుస్తున్న వర్షాలు కారణంగా కలుషితమైన నీరు తాగడం వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని నియోజకవర్గం లో ఏ చిన్న హాస్పిటల్ కి వెళ్ళినా రోగుల సంఖ్య పెరిగి కిటకిటలాడుతున్నాయి అని అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించాలని కోరారు.గత 15 రోజుల నుండి కురుస్తున్న వర్షాలు కారణంగా ఈదుల కాలువ ఉద్రిక్తంగా ప్రవహించడం వలన జల దిగ్బంధనంలో ముళ్ళపూడి ఎస్టి కాలనీ వాసులు చికుక్కునారు. ప్రభుత్వం వెంటనే వారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని కోరారు.గత 5 రోజుల నుండి విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడ్డాం తో కనీసం గుక్కెడు త్రాగు నీటి కోసం పరితపించి పోతున్నారు అని మాజీ ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ వారు వెంటనే స్పందించి వారికి విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బ్రి హేమభూషణ్ రెడ్డి,శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వయ్యాల మనోహర్ రెడ్డి,వైఎస్సార్సీపీ వాలంటీర్ విభాగం అధ్యక్షుడు రంగినేని చెంచయ్య నాయుడు,రామాపురం సర్పంచ్ వెడం బాలి రెడ్డి, ఇనాగలురు సర్పంచ్ చెలికం నాగరాజ్ రెడ్డి,రెడ్డి పల్లి సర్పంచ్ వేంపల్ల సురేంద్ర యాదవ్, రామలింగపురం సర్పంచ్ భక్త కంటేశ్వర రెడ్డి, మంగళపురి సర్పంచ్ రవి శేఖర్ బాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ పటాన్ ఫరీద్,పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు బంగారు దిలీప్,ఎంపీపీ చంగల్రాయులు,వైస్ ఎంపీపీ భాను మూర్తి యాదవ్, భీమవరం గురవయ్య నాయుడు,ఉరందూర్ రంగయ్యా, ముద్దుముడి గురవయ్య, మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరు గురునాథం రెడ్డి,మండల సెల్ అధ్యకుడు శివ కుమార్,భీమవరం శివ రాయల్, బాల రాజు,నారాయణ,నరేష్ రెడ్డి,కోటి,విజయ్ భాస్కర్ రెడ్డి, చందు యాదవ్,నవీన్,పవన్ కుమార్ గౌడ్, రమణయ్య, మాత్తయ్య, వసంత, మురగయ్య,ముని కృష్ణా,వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో







**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ అక్టోబర్ 29:**

కోవూరు శాసన సభ్యురాలు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి ఆదేశాల మేరకు బుచ్చిరెడ్డిపాలెం లోని కనిగిరి రిజర్వాయర్ యొక్క కెపాసిటీ దాటుతున్నందున, ముందస్తు చర్యల్లో భాగంగా నీటిని మళిదేవి కాలువకు, పైడేరు కాలువకు, విడుదల చేశారని మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి గారు తెలియజేశారు... మలిదేవి కాలువకు ఇరువైపులా ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు ఎవరు కూడా మలిదేవి కాలువలో చేపలు పట్టడం గానీ ,బట్టలు ఉతకడం గానీ, చేయకూడదని, ఇళ్లలోకి నీరు వచ్చే విధంగా ఉంటే ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు ఆ ఏరియాలో ఉండే కౌన్సిలర్లు, నాయకులు ,ప్రజలను తీసుకువెళ్లాలని చైర్పర్సన్ గారు సూచించారు... మన ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు వర్షాలు పడకు ముందు దాదాపు 20 రోజుల క్రితమే తమ సొంత జెసిబి లతో బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలోని ప్రతి కాలువ లోను పూడిక తీయడం జరిగిందని అందువలన ఈ భారీ వర్షాల నేపథ్యంలో కాలవలో నీళ్లు ఏ ఆటంకం లేకుండా వెళ్తున్నాయని తెలియజేశారు .. ఇందుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి ,ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారికి ,చైర్ పర్సన్ గారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ... ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ తో పాటు మున్సిపల్ కమిషనర్ డి బాలకృష్ణ, 19వ వార్డు కౌన్సిలర్ కోటంరెడ్డి లలితమ్మ, కనిగిరి రిజర్వాయర్ డి ఈ పెంచలయ్య, ఎమ్మార్వో అంబటి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు బత్తల హరికృష్ణ, కోటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీళ్లలో టిడ్కో అపార్ట్మెంట్.

**ఇళ్లు చుట్టూ రిటనింగ్ వాల్ నిర్మించాలి.**

**నీళ్లలో దిగి ఆందోళన చేపడుతున్న సిపిఎం పార్టీ నాయకులు.**



**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ )అక్టోబర్ 29**

ముంధా తుఫాను వలన భారీ వర్షాలు కురవడంతో కావలి పట్టణంలో ఉన్న టిట్కో ఇళ్ల చుట్టూ నీళ్లు చేరి నందున అక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకునేందుకు బుధవారం సిపిఎం పార్టీ నాయకులు అక్కడ పర్యటించి ప్రజల ఇబ్బందులను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ టిట్కో ఇళ్ల చుట్టూ నీళ్లు చేరడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఇళ్ల నుంచి రోడ్లలో నడవలేని పరిస్థితి ఉన్నదని అన్నారు. ఇళ్లలోనే ఉన్నందున జనజీవన పరిస్థితుల్లో కూడా ఇబ్బందిగా ఉన్నదని ఇప్పటికీ సుమారు వారం రోజుల నుండి వర్షాలు కురుస్తున్నందున తుఫాను వలన పనులు చేసుకునేటువంటి పేదలు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే సహాయాన్ని అందించి ఆదుకోవాలని కోరారు. వర్షపు నీళ్లు బయటకు వెళ్లేందుకు తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి సంవత్సరం వర్షాలు కురిసినప్పుడు ఇదే పరిస్థితి ప్రజలు ఎదుర్కొంటున్నారని ఎన్నికల అప్పుడు ప్రజలకు మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత పాలకులు ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడం లేదని ఇది చాలా అన్యాయమని ఎంతోమంది పేదలు ఈ నీళ్లల్లో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే టిట్కో ఇళ్ల చుట్టూ రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేపట్టాలని అక్కడ నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, నాయకులు వై. కృష్ణమోహన్, భోగిశెట్టి కృష్ణయ్య, కె. చెన్నయ్య స్థానిక నాయకులు ఎస్ కే ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన కూరగాయ పంటలు పరిశీలించిన ఉద్యాన అధికారి ఎం సుధామయి.

**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ )అక్టోబర్ 29**

కావలి మండలంలో,మరియు బోగోలు మండలంలో అధిక వర్షాల వల్ల నీరు నిలిచి ఉన్న కూరగాయల తోటలను బుధవారం ఉద్యాన శాఖ అధికారి ఎం సుధామయి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె వర్షాలు తగ్గిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు తెలియజేశారు. భారీ వర్షాల వల్ల తోటల్లో నీరు నిలిచిపోతే 48 గంటలు కాకముందే నీరు పొలంలో నిల్వ ఉండకుండా బయటికి తీసివేయాలి. మొక్కలు పడిపోకుండా మట్టిని మొదలు ఎగదొయ్యాలి. నీటిమొంపు వలన మొక్కల వేళ్ళకు ఆక్సిజన్ అందకపోవడం వల్ల వేరు కుళ్ళు రాకకుండా తగిన చర్యలు తీసుకోవాలి కూరగాయల పంటల్లో ఆకు మచ్చ తెగులు రాకుండా కార్బన్డిజం 1 గ్రామ్ లేదా 2.5 సిలింద్ర నాసిక మందుని లీటర్ నీటికి కలిపి వర్షం తగ్గిన వెంటనే పిచికారి చేసుకోవాలి. కూరగాయల పంటల్లో వచ్చే వేరు కుళ్ళు మరియు ఎండు తెగులు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు అలాగే ప్లాంట మైసిన్ వన్ గ్రామ్ 10 లీటర్ నీటికి కలిపి మొక్క మొదల్లో రెండు సార్లు నాలుగు రోజులు విడుదల పోసుకోవాలి. కూరగాయపంటల్లో వర్షం తగ్గిన తర్వాత ఎకరానికి 30 కిలోల యూరియా 10 కిలోల బ్యూరో పొటాషిత పైపాటిక భూమిలో తేమ ఉన్నప్పుడే వేసుకోవాలి. తీగజాతి కూరగాయల్లో ఆకుమచ్చ రాకుండా రెడోమిల్ 2.5 గ్రాము లేదా హెక్సా కొనజోల్ 2% ను 1 నీటికి కలిపి పిచికారి చేయాలి కూరగాయపంటల్లో ఆకుమచ్చ రాకుండా ఆకుల పండు బారకుండా సూక్ష్మ పోషక లోపాల నివారణకు మల్టీకే ఐదు గ్రాములు సూక్ష్మ పోషకాలు మిశ్రమం ఫార్ములా సిక్స్ ఐదు గ్రాములు లీటర్ నీటిని కలిపి రెండు నుంచి మూడుసార్లు పిచికారి చేయాలని రైతులకు సూచించారు.



# ముళ్ళపూడి యానాదులకు నిత్యవసర సరుకులు ప్రభుత్వం అందించాలి : సిపిఐ





**శ్రీకాళహస్తి ,పెన్ పవర్ , అక్టోబర్ 29 :**



శ్రీకాళహస్తి నియోజకవర్గం లో శ్రీకాళహస్తి మండలం ముల్లపూడి యానాదులకు ప్రభుత్వం నిత్యావసర సరుకులు ప్రభుత్వం సరఫరా చేయాలని సిపిఐ నాయకులు జనమాల గురవయ్య ,మించల శివకుమార్, ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. నాయకులు మాట్లాడుతూ గత ఎనిమిది రోజులుగా కురుస్తున్న అటువంటి తుఫాను కారణంగా ఏటి కాలువ విపరీతంగా ప్రవహించడంతో యానాదులు బయట రాలేనీ పరిస్థితి ఏర్పడిందని, యానాదలకు తినడానికి తిండి లేక కూలి చేయడానికి కూలి పని లేక ఆకలితో 56 కుటుంబాల వారు ఆలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .ఎన్నికల సమయంలో యానాది కాలనీలు గుర్తు వస్తాయని మిగతా సమయంలో యానాదుల స్థితిగతులు గుర్తు రావడంలేదని గత తుఫాను కారణంగా యానాదులు దుర్భర జీవితం అనుభవిస్తున్నారని కాలనీకి వెళ్లే బ్రిడ్జిలను మరమ్మత్తులు చేయాలని, ఎన్నిసార్లు అధికారులకు పాలకులకు తెలియజేసిన పట్టించుకున్న పాపాన పోలేదు, అని పాలకులు అధికారులు మారుతున్నారే తప్ప ముళ్ళపూడి కాలనీనీ ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని కనీసం ప్రభుత్వం అధికారులు కాలనీకి వెళ్లే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ ఆర్డీవో అధికారులు మళ్లపూడి యానాదుల సమస్యలను పరిష్కరించి వారి తినడానికి తిండి నిత్యవసర సరుకులు ప్రభుత్వం మరియు పాలకులు అందించాలని సిపిఐ శ్రీకాళహస్తి నియోజకవర్గం కోరుతున్నది.

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు సహకారం

**తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న ఇళ్లకు నష్టపరిహారం తక్షణమే అందజేయాలి!**

**సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేయటం వల్లనే తుఫాను సహాయక చర్యలకు అంతరాయం!**

**తుఫాను సహాయక చర్యల్లో నిర్లక్ష్యాన్ని వీడండి పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహ అధ్యక్షుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.**





**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 29**

నరసరావుపేట పట్టణంలోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాలైన చంద్రబాబు నాయుడు కాలనీ మరియు బరంపేట ప్రాంతాల్లో పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి బుధవారం పర్యటించి, అక్కడి ప్రజలకు పులిహోర పొట్లాలు మరియు మంచినీటి బాటిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ : గత మూడు రోజులుగా ముంధా తుఫాన్‌పై ముఖ్యమంత్రి అనేక హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, నరసరావుపేట ప్రభుత్వ యంత్రాంగం వాటిని బేఖాతరు చేసిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సత్తెనపల్లి రోడ్డులోని వాగు పొంగి చంద్రబాబు నాయుడు కాలనీలో 10 లైన్లు, బరంపేటలో నాలుగు లైన్లు మరియు స్టేడియం ప్రాంతం నీట మునిగిపోయినా, అధికార యంత్రాంగం సహాయక చర్యల్లో పూర్తిగా విఫలమైందన్నారు. వర్షాల కారణంగా చెట్లు విరిగి, విద్యుత్ స్తంభాలు కూలిపోయినా సంబంధిత శాఖలు స్పందించలేదని ఆయన తెలిపారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు ఆహారం వండుకునే స్థితిలో లేరని, కానీ మున్సిపల్ అధికారులు ఒక్క ఆహార పొట్లం లేదా మంచినీటి బాటిల్ కూడా అందించలేదని అయన విమర్శించారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే తుఫాన్ బాధితులను పట్టించుకోలేదని, తుఫాన్ సహాయక చర్యలపై ఆయనకు అవగాహన లేకపోవడం బాధాకరమని అన్నారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తక్షణ చర్యలు తీసుకుని బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన విషయాన్ని అయన గుర్తుచేశారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాలంటీర్లను తొలగించి, సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేయడం వల్లే ఇప్పుడు ప్రజలు ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి, తుఫాన్‌లో దెబ్బతిన్న ఇళ్లను సర్వే చేసి నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అందరూ ముందుకు రావాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవతా కర్లపాలెం శాఖ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల అక్టోబర్ 29**

తుఫాను పునరావస కేంద్రాల్లో ఉంటున్న వృద్ధులకి కర్లపాలెం మానవతా శాఖ వారు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ దుప్పట్ల పంపిణీ తూనుకుంట్ల జగదీష్ కుమార్, ఆలపాటి వెంకటరమణ, పెనుమత్స నాగ వర్మ రాజు, తూనుకుంట్ల లలిత బాబు. వారి సహకారంతో వీటిని నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నర్రా వారి పాలెం, ఉర్లమ్మకాలనీ, పరిసరప్రాంతాల్లో ఉన్న 70 మంది కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మానవతా శాఖ అధ్యక్షులు తూనుగుంట్ల వెంకట సుబ్బారావు, కార్యదర్శి మందపాటి పరమానంద కుమార్, కోశాధికారి లలిత బాబు, కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇన కొల్లు పోలీసురావు, మానవతా శాఖ డైరెక్టర్ ఆట్ల బాలాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాను ముందస్తు చర్యల్లో కంటిమీద కునుకు లేకుండా 51వ, డివిజన్‌లో పర్యవేక్షణ.. రాచకొండ లక్ష్మయ్య..



**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 29**

మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, గుంటూరు తూర్పు నియోజకవర్గం ఏమ్మెల్యే నజీర్ అహ్మద్ ఆదేశాల మేరకు ,మన కలెక్టర్ ఎం. తమీమ్ అన్సారీయా , కమీషనర్ పులి శ్రీనివాస్ , మేయర్ కోవెలమూడి రవీంద్ర ( నాని) గారి ఆదేశాల 51వ డివిజన్ కార్పొరేటర్ ముప్పవరపు భారతి 51 డివిజన్ ప్రెసిడెంట్ బొంతల సాయి ఆధ్వర్యంలో ఈ మేరకు మొంథా తుఫాను ముందస్తు చర్యల్లో భాగంగా నిర్వాసితుల కొరకు 51వ, డివిజన్ లోని ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ పలు ప్రాంతాల్లో నగరపాలక సంస్థ వారు పునరావాస కేంద్రం ఏర్పాటు చేసియున్నారు ప్రజలకు ఎటువంటి ఇబ్బందీ కలగకుండా ముందుగానే కార్పోరేషన్ %ఇ% సచ్చివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండటం చాలా సంతోషంగా ఉంది అధికారులకు , ఏమ్మెల్యే నజీర్ అహ్మద్ కి అభినందనలు తెలియజేయుచున్న 51వ డివిజన్ ప్రజలు సచివాలయం సిబ్బంది సానిటరీ సిబ్బంది తో కలసి పాల్గొన్నారు.

## అయ్యా ఎంపీ గారూ మా సమస్యను పరిష్కరించండి అయ్యా !

**-సాగర్ కాలువలా తలపిస్తున్న వెల్లలచెరువు రైల్వే అండర్ బ్రిడ్జి**

**పెన్ పవర్, అక్టోబర్ 29, అద్దంకి**

ఆ గ్రామానికి వాన మబ్బులు తలపిస్తున్నా, చినుకు రాలిన భయమేస్తుంది. ఎందుకంటే చినుకు పడితే చాలు గ్రామంలో ఉన్న మురుగు నీరంతా చేరి గ్రామం లోనే ముందున్న రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిలో నిల్వ ఉంటుంది. ఇక ఆ గ్రామ ప్రజలు ఊరు దాటాలంటేనే భయం వేస్తుంది. ప్రాణం పోయే పరిస్థితులు ఉన్నప్పటికీ ప్రాణం పోవాలి తప్ప సమస్య మాత్రం పరిష్కారం కాదు. ఆ ప్రాంతం ఎక్కడో కాదు మన బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం లోని సంతమాగులూరు మండలం వెల్లలచెరువు గ్రామంలోనిదే. గుంటూరు కర్నూలు రాష్ట్రీయ రహదారిలోని సంతమాగులూరు మండలం శివారు గ్రామమైన వెలల చెరువు గ్రామానికి ముందుగా ఆనుకొని ఉన్న రైల్వే లైన్ ఇది. గుంటూరు నుండి గుంతకల్లు మార్గం. ఆ గ్రామానికి వెళ్లాలంటే ఈ రైల్వే లైన్ దాటి వెళ్లాలి. అయితే రైల్వే గేట్లు ఉన్న ప్రతి చోటా తీసివేసి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిలను నిర్మించి ఉన్నారు రైల్వే శాఖ. కానీ ఆ గ్రామానికి వెళ్లేటప్పుడు రైల్వే లైన్ దాటగానే ప్రధమంగా రెండు ప్రధాన రహదారులు ఉన్నాయి. ఈ రైల్వే లైన్ అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించేటప్పుడు రెండు ప్రవేశ మార్గాలుగా నిర్మించారు. ఒకటి ఎత్తు తక్కువగాను రెండవది కొంచెం ఎత్తుగాను నిర్మింప చేశారు. అయితే ఆ గ్రామంలో ఉన్న రెండుప్రధాన రహదారులు సుమారు ఒక కిలోమీటరు పొడవు ఉంటాయి. ఆ కిలోమీటర్ పొడవున్న రెండు రహదారులలోని రెండువైపులా నాలుగు మురికి కాలువల నీరు మొత్తం కూడా అండర్ బ్రిడ్జి లో ఉన్న రెండు ప్రవేశ మార్గాలలోకి చేరి పూర్తిగా నిండుతున్నాయి. ఆ నీళ్లు ఇంజను సహాయంతో నాలుగు ఐదు గంటలు శ్రమిస్తే కానీ ఆ నీళ్లు బయటికి వెళ్ళవు. గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు బయటికి రావాలన్నా, గ్రామంలోకి వెళ్లాలన్నా ఈ ప్రవేశ మార్గాల ద్వారానే రావాలి. వెళ్లాలి. లేకపోతే వారి పరిస్థితి అంతే. ఎక్కడి వారు అక్కడే. ఆరోగ్యం సరిగా లేకపోయినా పట్టణ ప్రాంతానికి వెళ్లి వైద్యం చేయించుకోవాలన్నా, పొలాలకు వెళ్లి పనులు చూసుకోవాలన్న ఆ ప్రవేశ మార్గం ద్వారానే ఊరి బయటికి వెళ్ళాలి. రైల్వే అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికీ



వచ్చి చూసి వెళ్తున్నారే తప్ప పరిష్కార మార్గం ఇంతవరకు చూపలేదు. ఇకనైనా అధికారులు గానీ ప్రజాప్రతినిధులు గానీ ఈ రైల్వే పాస్ అండర్ బ్రిడ్జి లో నికి నీరు చేరకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారమార్గనికి కృషి చేస్తారని ఆ గ్రామ ప్రజలు ప్రార్థిస్తున్నారు. వెలల చెరువు గ్రామం బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం సంతమాగులూరు మండలం లోని వెల్లలచెరువు గ్రామం అయినప్పటికీ పార్లమెంటు నియోజకవర్గం మాత్రం బాపట్ల నియోజకవర్గ పరిధిలోనికి వస్తుంది. బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ వెంటనే ఈ సమస్యకు పరిష్కార మార్గం చూపించాలని గ్రామ ప్రజలు ప్రాధేయపడుతున్నారు. ఈ సమస్యకు అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు గాని ఎప్పటికీ పరిష్కరించగలరు అని ప్రజలు వేచి చూడాలి మరి.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల పర్యటనలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 29:**

చిలకలూరిపేట : మొంథా తుఫాన్ ప్రభావంతో పల్నాడు జిల్లాలో ఏర్పడిన వరద పరిస్థితులను జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. చిలకలూరిపేట పట్టణంలోని పునరావాస కేంద్రం మరియు అక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి, తుఫాన్ ప్రభావిత ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలు సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ చిలకలూరిపేట నియోజకవర్గంలోని వరద ప్రభావిత ప్రాంతాలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుతో కలిసి పర్యటించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా సగటు వర్షపాతం 86 శాతం నమోదైందని తెలిపారు. చిలకలూరిపేట పురుషోత్తమపట్నంలో 200 మిల్లీమీటర్లు, ఎడ్లపాడు మండలంలో 170 మిల్లీమీటర్లు, నాదెండ్ల మండలంలో 130 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని వివరించారు. జిల్లాలో ప్రస్తుతం 22 చోట్ల వాగులు పొంగిపొర్లుతున్నాయి, వాహనాలను ట్రాఫిక్ డైవర్షన్ ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని చెప్పారు. అధికారులు మూడు రోజులుగా నిరంతరంగా ఫీల్డ్‌లో పనిచేస్తూ పరిస్థితిని నియంత్రణలో ఉంచారని ఆమె వివరించారు. చిలకలూరిపేట పట్టణంలో అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్ల నీటి మిగులు త్వరగా బయటికి వెళ్లిందని, నీరు తగ్గిన వెంటనే శానిటేషన్ కార్యకలాపాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ తుఫాన్ ప్రభావంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో సుమారు 4,000 హెక్టార్ల వ్యవసాయ భూములు నీటమునిగినట్లు నమోదు అయ్యిందని తెలిపారు. పంట పొలాలలో నీరు నిల్వ ఉంటే పంటలకు ప్రమాదం ఉంటుందని, ముఖ్యంగా మిర్చి, పత్తి పంటలకు నీరు ఎక్కువగా నిలిచిన ప్రదేశాల్లో నష్టం సంభవించే అవకాశం ఉందని చెప్పారు. పంటలపై పూర్తి సమాచారం రేపటికి లభిస్తుందని కలెక్టర్ వెల్లడించారు. అనంతరం కలెక్టర్ ఎడ్లపాడు మండలం తిమ్మాపురం పరిధిలోని 16వ నెంబరు జాతీయ రహదారి బైపాస్ అండర్‌పాస్ వంతెన వద్ద భారీగా వర్షపు నీరు చేరిన నేపథ్యంలో అక్కడి పరిస్థితిని పరిశీలించారు. కలెక్టర్ హైవే అధికారులను తక్షణమే నీటి నిల్వ తొలగించి డ్రైనేజ్ ద్వారా విడుదల చేయాలని, గ్రామ పొలాల్లోకి నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు తహసీల్దార్ హుస్సేన్, మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు, మున్సిపల్ డి.ఇ రహీం, ఎంపీడీవో బి. హేమలతా దేవి, ఎస్సై కె. శివరామకృష్ణ, గ్రామపంచాయతీ కార్యదర్శి పుల్లకూర ప్రభావతి , వైద్య సిబ్బంది , వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎడ్లపాడు-జగ్గాపురం రోడ్డుపై ఎస్ఐ శివరామకృష్ణ సహాయక చర్యలు!

**ప్రజలకు రాకపోకలు సులభతరం చేసేందుకు దగ్గరుండి తొలగింపు పనులను పర్యవేక్షణ**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 29:**

ఎడ్లపాడు: ఎడ్లపాడు నుండి జగ్గాపురం వెళ్లే రహదారిపై ఇటీవల కురిసిన భారీ వర్షాలు/వీచిన ఈదురు గాలుల కారణంగా విరిగిపడిన చెట్లు మరియు కరెంట్ పోల్స్‌ను స్థానిక ఎస్ఐ టి. శివరామకృష్ణ దగ్గరుండి తొలగించారు. రోడ్డుకు అడ్డంగా పడిన చెట్లు, పోల్స్ వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడగా, విషయం తెలుసుకున్న ఎస్ఐ శివరామకృష్ణ వెంటనే స్పందించారు.పోలీస్ సిబ్బంది మరియు స్థానిక పంచాయతీ సిబ్బందిని సమన్వయం చేసుకొని, ఆయన స్వయంగా సహాయక చర్యలను పర్యవేక్షించారు. పెద్ద పెద్ద చెట్ల కొమ్మలను, విరిగిపోయిన తొలగించే పనులలో ఆయన చురుకుగా పాల్గొన్నారు.



## తుఫాను ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న జాగుపాలెం కుటుంబాలకు అండగా నిలిచిన మండలనేని చరణ్ తేజ

**నియోజకవర్గ జనసేన యువ నాయకులు మండలనేని చరణ్ తేజ చేతుల మీదుగా రూ. 20 వేల విలువైన కూరగాయలు, దుప్పట్లు పంపిణీ**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 29**

చిలకలూరిపేట: పట్టణంలోని జాగుపాలెం ప్రాంతంలో నివసిస్తున్న సుమారు 40 కుటుంబాలకు నియోజకవర్గ జనసేన నాయకులు పెద్ద మనసుతో అండగా నిలిచారు. నియోజకవర్గ జనసేన యువ నాయకులు మండలనేని చరణ్ తేజ చేతుల మీదుగా రూ. 20,000 విలువ గల కూరగాయలు మరియు దుప్పట్లను వారికి పంపిణీ చేశారు. శీతాకాలం మరియు నిత్యావసరాల కొరతను దృష్టిలో ఉంచుకుని, చరణ్ తేజ స్వయంగా ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వారికి దుప్పట్లు, కూరగాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్ మరియు ఇతర జన సైనికులు కూడా పాల్గొన్నారు. సేవే లక్ష్యంగా జనసేన పార్టీ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని నేతలు ఈ సందర్భంగా తెలియజేశారు. నిరుపేద కుటుంబాలకు చేసిన ఈ సహాయాన్ని జాగుపాలెం వాసులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో 25 వార్డు కౌన్సిలర్ తోట నాగలక్ష్మి, సురేష్, జన సైనికులు, వీర మహిళలు తదితరులు ఉన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏక్తా దివస్ సందర్భంగా గుంటూరులో భారీ ర్యాలీ – బిజెపి చెరుకూరి తిరుపతిరావు...



**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 29.**

సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన సందర్భంగా గుంటూరులో ఏక్తా ర్యాలీ 31.10.2025 శుక్రవారం ఉదయం 8:30 నిమిషాలకు నిర్వహించబడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు అన్నారు. ఏక్తా ర్యాలీ గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషాలకు బయలుదేరి నాజ్ సెంటర్ దగ్గర ఉన్న ఉమెన్స్ కాలేజీ వరకు ర్యాలీ నిర్వహించబడుతుందని తెలియజేశారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో బిజెపి శ్రేణులతో పాటు అందరూ కూడా పాల్గొంటారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు జోనల్ ఇన్చార్జ్ నాగోతు రమేష్ నాయుడు పాల్గొంటారని తిరుపతిరావు తెలియజేశారు. ఈ పత్రికా సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బజరంగ్ రామకృష్ణ, వి పాండురంగ విట్టల్, వై.వి.సుబ్బారావు, చరకా కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## సామాజిక స్పృహ కలిగిన యుటిఎఫ్




**పెన్ పవర్ బ్యూరో బాపట్ల అక్టోబర్ 29**

సామాజిక స్పృహ కలిగిన ఉపాధ్యాయుల యూనియన్ యుటిఎఫ్ అని బాపట్ల జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు జే వినయ్ కుమార్ అన్నారు. తుఫాన్ కారణంగా పునరావాస కేంద్రాలలో ఉంటున్న వారికి యుటిఎఫ్ ఉపాధ్యాయులు స్పందించి మేము సైతం అని తమ వంతుగా మండల పరిధిలో ఉన్న కర్లపాలెం, ప్యారలి, తుమ్మలపల్లి, పెద్ద పులుగు వారి పాలెం మొదలగు లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారికి అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ ప్రభాకర్, డిప్యూటీ ఎంపీడీవో అయినంపూడి శ్రీనివాసరావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఏ శ్రీనివాసరావు, కోశాధికారి ఎం వెంకటేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్ష ,కార్యదర్శులు వై వి నారాయణ, బివి శ్రీనివాస్, ఇన కొల్లు పోలీసు రావు, గణపతి రెడ్డి, రాఘవేంద్ర, రాజేష్, శ్రీనివాసరెడ్డి. బి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి సునీత, తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను దాటికి కూలిన భారీ వృక్షం


**చిన్నగంజాం,పెన్ పవర్,అక్టోబర్ 29**

మండలంలోని సోపిరాల గ్రామం తూర్పు బజారు నాలుగు రోడ్ల కూడలి వద్ద మోంథు తుఫాను గాలికి భారీ వేప చెట్టు నేలకులింది.దీంతో అప్రమత్తంమైన కూటమి నాయకులు శిఖరం రాంబాబు,పర్వతారెడ్డి పార్థసారథి శిఖరం కోటయ్యల పంచాయతీ, విద్యుత్ అధికారులకు సమాచారం అందించాటంతో సర్పంచ్ రాయని అత్మరావు, లైన్ మైన్ వై.సుబ్బారావు,సురేష్ అద్వర్యంలో సిబ్బంది అధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన చేట్లు ను తోలగించారు.



# గుంటూరు మణిపురం బ్రిడ్జిపై గుంతలు

## - ప్రజలకు తీవ్ర ఇబ్బందులు...



**పెన్ పవర్,గుంటూరు, అక్టోబర్,29**

నగరంలోని మణిపురం బ్రిడ్జిపై ఇటీవల భారీ గుంతలు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాల ప్రభావంతో రోడ్డు పైభాగం దెబ్బతిని గుంతలు ఏర్పడినట్లు తెలుస్తోంది. ప్రతిరోజూ వందలాది వాహనాలు ఈ మార్గం గుండా వెళ్తుండటంతో ప్రమాదాలకు అవకాశం పెరిగింది. స్థానిక ప్రజలు, డ్రైవర్లు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు సరైన మరమ్మత్తులు చేపట్టలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మణిపురం బ్రిడ్జి గుంటూరు నగరానికి ముఖ్యమైన రహదారి కావడంతో, త్వరితగతిన రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# అద్దంకిలో తుఫాన్ కారణంగా ఇరువురు వృద్ధులు మృతి.





**పెన్ పవర్, అక్టోబర్ 29, అద్దంకి**

నియోజకవర్గ కేంద్ర మైన అద్దంకి పట్టణం ఎన్టీఆర్ కాలనీ లో విషాదం చోటుచేసుకుంది. మొంథా తుఫాన్ ప్రభావంతో చలికి తాళలేక ఇద్దరు వృద్ధులు మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. అద్దంకి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ 20వ వార్డులో అప్పటికే అనారోగ్యంతో ఉన్న వనపర్తి హనుమంతరావు (80), లక్ష్మమ్మ (70)కు తీవ్ర చలిగాలులు వేయడంతో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతులు ఇద్దరు తోలు బొమ్మలాట ఆడిస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

# చీరాల నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు







**వేటపాలెం,పెన్ పవర్,అక్టోబర్ 29**

చీరాల నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ దంతంపేటలోని అనాధ వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేక్ కట్ చేసి వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో వేటపాలెం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాదు రాఘవ, చీరాల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మద్దులూరి సీతమహాలక్ష్మి, మాజీ మండల అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, పిన్నపరెడ్డి శ్రీనివాసరెడ్డి, కర్ణ లక్ష్మారావు, కంచి సాంబిరెడ్డి, దేశాయిపేట పార్టీ అధ్యక్షుడు కేదారు, పందిళ్లపల్లి పార్టీ అధ్యక్షుడు గుత్తి మల్లయ్య, యూత్ అధ్యక్షుడు ఖాదర్, మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. వేటపాలెం మండలంలోని అనుబంధ విభాగాల అధ్యక్షులు, స్థానిక నాయకులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ముంతా తుఫాన్ బాధితులకు ఉచితంగా ఆహారం పంపిణీ..

**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 29**

ముంతా తుఫాన్ సందర్భంగా గత రెండు రోజులుగా ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు.. ఈరోజు గుంటూరు నగరంలో శ్రీనివాసరావుపేట లో తుఫాన్ బాధితులకు స్థానిక టిడిపి నాయకులు మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ సుభాని నాయకత్వంలో ముంతా తుఫాన్ బాధితులకు ఉచితంగా ఆహారం పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ పాల్గొని.. ప్రజలు ధైర్యంగా ఉండాలని తుఫాన్ బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని.. రాష్ట్రంలో ఎక్కడ కూడా ఇంత పెద్ద విపత్తు జరిగిన ప్రాణ నష్టం జరగకుండా.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ .. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ముగ్గురు కలిసి ఎంతో ఐక్యతతో ఈ విపత్తును ఎదుర్కొన్నారు.. భారత ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ఫోన్ చేసి ముంతా తుఫాన్ ఎఫెక్ట్ ఆంధ్ర ప్రదేశ్ మీద ఎలా ఉందని తెలుసుకోవడం జరిగినది ప్రజలపై పాలకులకు ఎంత శ్రద్ధ ఉన్నదో దీన్ని బట్టి అర్థమవుతుందని.. దర్శనపు శ్రీనివాస్ తెలిపారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గాని పవన్ కళ్యాణ్ గాని రాత్రంతా మేల్కొని తన కార్యాలయాల నుండి అధికారులను ప్రజలను సన్నద్ధం చేస్తూ.. ప్రజలకు కరెంటు గాని మంచినీరు గాని



భోజనాలు కానీ అందజేయాలని.. అదేవిధంగా ఎక్కడ ఎక్కడ అయితే వరద తీవ్రత ఎక్కువగా ఉంటుందో సముద్ర తీర ప్రాంతాలలో గాని నదీతీర ప్రాంతాలలో గాని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో.. కూటమి ప్రభుత్వం సరళీకృతం అయింది.. అని దర్శనపు శ్రీనివాస్ తెలిపారు.. భవిష్యత్తులో ప్రజా అవసరాల నిమిత్తం.. కూటమి ప్రభుత్వం కలిసి ముందుకెళ్లాలని.. అదేవిధంగా ప్రజలు ఎవరు కూడా భయపడద్దని.. మీ అందరికీ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ అండగా ఉంటారని తెలిపారు.. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు.. ముంత



తుఫాన్ బాధితులకు అండగా ఉండాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పిలుపునిచ్చారని దర్శనపు శ్రీనివాస్ మీడియాకి తెలిపారు.. గుంటూరు నగరం శ్రీనివాసరావుపేటలో బాధితులకు ఆహార పంపిణీలో.. బిజెపి పార్టీ జిల్లా నాయకులు అప్పిశెట్టి రంగా .. జనసేన జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ల హరి .. బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి విమలాదేవి .. బిజెపి మహిళా మోర్చా నాయకురాలు ఏలూరు లక్ష్మీ మరియు గుంటూరు నగరంలో 22 వార్డులో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు.. జనసేన నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తుఫాన్ బాధిత కుటుంబాలను పరామర్శించిన వైసీపీ ఇంచార్జి అశోక్ కుమార్





**పెన్ పవర్, అక్టోబర్ 29**

మొంతా తుఫాన్ కారణంగా వరదల్లో చిక్కుకున్న బాధితులను మృతి చెందిన వారిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అద్దంకి ఇన్చార్జి చింతలపూడి అశోక్ కుమార్ బుధవారం పరామర్శించారు. అద్దంకి మండలం, మొంథా



తుఫాను కారణంగా పొంగిపొర్లుతున్న గుండ్లకమ్మ నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం వరదల్లో చిక్కుకున్న ముగ్గురు మున్సిపల్ కార్మికుల యోగక్షేమాలు గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అద్దంకి పట్టణం, 20వ వార్డు ఎన్టీఆర్ నగర్ నందు మొంథా తుఫాను కారణంగా మరణించిన రేకునార్ లక్ష్మీ మరియు వనపర్తి హనుమంత రావు గార్ల భౌతికకాయాలకు పూలమాలలతో నివాళు లు అర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం చేశారు. వీరి వెంట అద్దంకి పట్టణ వైయస్ఆర్ సీపీ అధ్యక్షుడు కాకాని రాధా కృష్ణ మూర్తి ,20వ వార్డు కౌన్సిలర్ గుంజి కోటేశ్వరరావు మరియు పట్టణ వైయస్ఆర్ సీపీ నాయకులు ఉన్నారు. ఏల్చూరు గ్రామంలో వివాహానికి హాజరైన వైసీపీ ఇన్చార్జ్ అశోక్ కుమార్ సంతమాగులూరు మండలం,ఏల్చూరు గ్రామం నందు బైరెడ్డి పిచ్చిరెడ్డి కుమార్తె లలిత వివాహానికి హాజరై నూతన వధువు ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సంతమాగులూరు మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ వూట్ల నాగేశ్వరరావు ,స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు దేవరపల్లి లక్ష్మారెడ్డి, గడ్డం సుబ్బారెడ్డి, బండి కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను బాధితులను ఆదుకోవాలి...

**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 29**

పెదకాకాని బుధవారం గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పల్లపు ముంపు ప్రాంతాల పేద ప్రజలను ప్రభుత్వం పెదకాకాని వెనిగండ్ల నంబూరు ఉప్పలపాడు ప్రాంతాలలో నాలుగు చోట్ల పునరావాసం కేంద్రాలు ఏర్పాటు చేసింది ఈ పునరావాస కేంద్రాల లో వసతులు తినడానికి ఆహారం మంచినీరు మాలిక వసతులు ఎలా ఉన్నాయి అని సిపిఎం బృందం వారిని కలిసి వారి స్థితిగతులు అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ గత మూడు రోజులుగా నిరుపేదలు పునరావస కేంద్రాలలో తల దాచుకుంటున్నారని వీరికి ఆహారం మంచినీరు అందిస్తున్నారని వీరికి ఒక్కొక్కరికి 50 కేజీలు బియ్యం నిత్యవసర సరుకులు 10000 రూపాయలు చొప్పున వెంటనే ఆర్థిక సహాయం అందజేయాలని ఈ వర్షానికి దెబ్బతిన్న ఇండ్లకు నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు ఈ తుఫాను వలన పత్తి మిర్చి మినుము పెసర వరి పంటలు నష్టపోయిన రైతులకు కౌలు రైతులకు రెమినేషన్ నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. 16వ నెంబర్ జాతీయ రహదారి నిర్మాణంలో గతంలో కాంట్రాక్టర్లు సరైన పద్ధతిలో రహదారుల నిర్మాణం చేయలేదని జాతీయ రహదారికి ఉన్న



కలవట్లు పూడ్చి వేశారని దీనివలన దిగువకు నీరు పోక అనేక ప్రాంతాలు చిన్నపాటి వర్షానికి కూడా ముంపుకి గురి అవుతున్నాయని పొల్లాలమ్మ చెరువు నుండి కిందకి నీరు పోయే మార్గం ఏర్పాటు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి ఎం శ్రీనివాసరావు నాయకులు రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులను డ్రోన్ కెమెరాలతో పహారా నిర్వహిస్తున్న పోలీసులు..



**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 29.**

గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు, తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, డ్రోన్ కెమెరాల సహాయంతో సమగ్ర పహరా చర్యలు చేపడుతున్న పోలీస్ అధికారులు మరియు సిబ్బంది. డ్రోన్ సర్వేలెన్స్ పాయింట్లు %ఇ% పర్యవేక్షణ చర్యలు. జిల్లాలోని మారుమూల గ్రామాలలో ఉన్న వాగులు, కాలువలు, చెరువులు, కుంటలను డ్రోన్ల ద్వారా పరిశీలించడం. కాలువలు చెరువులు పొంగిపొర్లే అవకాశం ఉంటే లేదా గండ్లు పడే అవకాశం ఉంటే ముందస్తు జాగ్రత్త చర్యలు భాగంగా అక్కడ కట్టలు బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకోవడం. కృష్ణా నది పరివాహక ప్రాంతాల నీటి మట్టం పెరుగుదల పరిస్థితులను డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షించడం.ప్రమాద సూచనలపై తక్షణ చర్యలు తీసుకోవడం. గుంటూరు నగరం మరియు ఇతర పట్టణాల్లోని లోతట్టు ప్రాంతాలలో డ్రోన్ కెమెరాల



ద్వారా పర్యవేక్షణ చేసి డ్రైనేజ్ పొంగే ప్రదేశాలు గుర్తించడం. ప్రజలు సురక్షితంగా ఉండేలా వాగులు, కాలువలు, చెరువుల సమీపంలో ఉన్న కాలనీలకు హెచ్చరికలు జారీ చేయడం, రాకపోకలకు తాత్కాలిక పరిమితులు విధించడం. వర్షం, వరద పరిస్థితుల్లో రోడ్ల స్థితిని డ్రోన్ల ద్వారా పర్యవేక్షించి ట్రాఫిక్ డైవర్షన్‌లను ముందుగానే అమలు చేయడం. ద్వీప ప్రదేశాలు (నాలుగు వైపులా నీరు చేరిన గ్రామాలు) గుర్తించి అక్కడి ప్రజలను ముందుగానే సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించే చర్యలు కొనసాగించడం. సంబంధిత రెవెన్యూ, మునిసిపల్, అగ్నిమాపక మరియు రోడ్డు శాఖ అధికారులతో సమన్వయంగా రక్షణ చర్యలను వేగవంతం చేయడం. జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్ ఐపీఎస్ గారు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ... తుఫాన్ సమయంలో ఎవరూ కూడా వాగులు, చెరువులు, కాలువల సమీపంలోకి వెళ్లవద్దు. అధికారుల సూచనలను పాటించి సురక్షిత ప్రాంతాల్లో ఉండండి. మీ రక్షణ కోసం గుంటూరు జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నారు.

# తుఫాన్ ధాటికి రోడ్డు కోత

## - ఎమ్మెల్యే మద్దులూరి పరిశీలన





**చీరాల,పెన్ పవర్, అక్టోబర్ 29**

తుఫాన్ ప్రభావంతో చీరాల పరిసర ప్రాంతాల్లో వర్షాలు కురిసి రామాపురం సమీపంలోని రహదారి దెబ్బతింది. ఈ ఘటనపై చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య స్వయంగా అక్కడికి వెళ్లి పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయనతో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్, ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత, శ్రీకాళహస్తి బోర్డు సభ్యురాలు రజిని, ఎమ్మార్వో గీతారాణి, రూరల్ సీఐ శేషగిరి, ఎస్సై జనార్దన్, కూటమి నాయకులు పాల్గొన్నారు. అధికారులు రహదారిని తక్షణమే మరమ్మతు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు.ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. రహదారి పునరుద్ధరణ పనులను త్వరగా పూర్తి చేస్తామని సంబంధిత విభాగ అధికారులు హామీ ఇచ్చారు.

# సేవలో అగ్రగామి ఎస్సై జనార్ధన్





**వేటపాలెం,పెన్ పవర్, అక్టోబర్ 29:**

ప్రజా సేవలో ఎప్పుడూ ముందుండే వేటపాలెం ఎస్సై జనార్ధన్ మరోసారి తన సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. వేటపాలెం మండలంలోని కటారిపాలెం గ్రామంలో భారీ వర్షాల కారణంగా రోడ్డుపై చెట్టు అడ్డంగా పడిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఎస్సై జనార్ధన్ తక్షణమే స్పందించి తన సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. చెట్టును స్వయంగా పర్యవేక్షిస్తూ తొలగించి, రాకపోకలకు వచ్చిన అంతరాయాన్ని తొలగించారు. అంతేకాక, గ్రామంలోని పలు ప్రాంతాల్లో నిలిచిపోయిన వరద నీటిని పరిశీలించిన ఎస్సై జనార్ధన్, ప్రజల భద్రత దృష్ట్యా నీరు బయటకు వెళ్లేలా చర్యలు చేపట్టారు. ఆయన చొరవను చూసి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై ఎప్పుడూ అప్రమత్తంగా ఉండే ఎస్సై జనార్ధన్ తీరుపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. "జనార్ధన్ లాంటి అధికారి ఉండటం మా అదృష్టం" అని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

## ఏపీలో కొత్త పొత్తులు

**విజయవాడ, అక్టోబరు 29, పెన్ పవర్:**
ఏపీలో కమ్యూనిస్టులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో జత కడతారా? అందుకు జగన్మోహన్ రెడ్డి సిద్ధంగా ఉన్నారా? రెండువైపుల నుంచి చర్చలు మొదలయ్యాయా? రెండు వైపులా ఇది ఆవశ్యమా? పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. ప్రస్తుతం ఏపీలో కూటమి ప్రభుత్వం ఉంది. ఎన్డీఏలో తెలుగుదేశంతో పాటు జనసేన భాగస్వామ్య పక్షాలు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో బిజెపి ఉంది. వైసిపి ఒంటరి పోరాటం చేస్తోంది. జాతీయస్థాయిలో ఇండియా కూటమి లో కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు ఉన్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో తటస్థ వైఖరి అనుసరిస్తోంది. కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకించి బిజెపి విషయంలో సానుకూలంగా ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో ఒంటరి పోరాటం కంటే వామపక్షాలతో పొత్తు పెట్టుకోవడమే మేలన్న నిర్ణయానికి జగన్ వచ్చినట్లు ప్రచారం నడుస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా సిపిఎం జగన్ విషయంలో సానుకూలంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. సిపిఎం ప్రధాన కార్యదర్శిగా ఉన్న మధు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేత. ఆయన అసలు పేరు మధుసూదన్ రెడ్డి గా తెలుస్తోంది. జగన్మోహన్ రెడ్డికి బంధువు అవుతారని కూడా ప్రచారంలో ఉంది. జగన్మోహన్ రెడ్డి సీఎం గా ఉన్న సమయంలో మధు అనారోగ్యానికి గురైతే పరామర్శించారు. అటు తరువాత సిపిఎం అనుబంధ పత్రికకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున భారీగా ప్రకటనలు కూడా వచ్చాయి. దీంతో గత పదేళ్లుగా జగన్ విషయంలో సిపిఎం పెద్దగా సౌండ్ చేయలేదు. కానీ సిపిఐ మాత్రం గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా గట్టిగానే స్టేట్మెంట్లు ఇచ్చిందిమారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో జగన్ పొత్తుల విషయంలో పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఒంటరి పోరాటం చేయడం సాహసమే. అందుకే వామపక్షాలతో పొత్తు పెట్టుకోవడం మేలన్న నిర్ణయానికి జగన్ వచ్చినట్లు తెలుస్తోంది. తాజాగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా కడప జిల్లాకు చెందిన ఈశ్వరయ్య ఎంపికయ్యారు. దీని వెనుక పొత్తు స్నేహం ఉన్నట్టు ప్రచారం సాగుతోంది. అయితే బిజెపికి జగన్ సానుకూలంగా ఉంటారు. ఇండియా కూటమికి వ్యతిరేకంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తున్నారు. అలాగే చంద్రబాబు పట్ల వామపక్షాలకు ఆ స్థాయిలో వ్యతిరేకతలేదు. కానీ ఇప్పుడు ఏపీలో రాజకీయ ఉనికి చాటుకోక తప్పదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ కంటే ఏపీలో వైసీపీ బలంగా ఉంది. అందుకే ఆ పార్టీతో స్నేహం కుదుర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నాయి వామపక్షాలు.ఇప్పటివరకు ఒంటరి పోరాటం అన్నది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నినాదం. దమ్ముంటే ఒంటరిగా పోటీకి రండి అంటూ టిడిపి తో పాటు జనసేనకు సవాల్ విసురుతూ వస్తోంది వైసిపి. 2014, 2019 ఎన్నికల్లో ఇదే వామపక్షాలు ఉన్న జగన్ పట్టించుకోలేదు. 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత వామపక్షాల ఉద్యమాన్ని అణచివేశారు జగన్. అడుగడుగునా వారిని అవమానించారు. అటువంటి వామపక్షాలు ఇప్పుడు జగన్తో జతకలుస్తాయి అన్నది అనుమానమే. అయితే ఇప్పుడు పొత్తు ఇరువర్గాలకు అనివార్యం. ఆపై కూటమి ప్రభుత్వం బలంగా ఉంది. అందుకే ఇప్పుడు ఆ రెండు పక్షాలు కలుస్తాయని ప్రచారం నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

## సొంత జిల్లాపై ఫుల్ ఫోకస్

**తిరుపతి, అక్టోబరు29, పెన్ పవర్:** మ్మడి చిత్తూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు అంతర్గత సంక్షోభంలో కూరుకుపోయాయి. అధికారంలోకి వచ్చి నెలలు గడిచినా, స్థానిక నాయకత్వం కొరవడడం, ముఖ్యంగా ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించడం పార్టీ క్యాడర్‌ను కలవరానికి గురిచేస్తోంది. తంబళ్లపల్లి, తిరుపతి, సత్యవేడు, పుంగనూరు%ో% ఇలా ప్రతి నియోజకవర్గంలోనూ ఇన్‌ఛార్జ్‌ల పనితీరుపై క్యాడర్ తీవ్ర అసంతృప్తితో ఉందట. అధికారం ఉన్నా తమను తాము రక్షించుకోలేని స్థితిలో ఉన్నామంటూ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. ఈ నేపథ్యంలో జిల్లాలో పార్టీని మళ్లీ గాడిలో పెట్టేందుకు అధినేత చంద్రబాబు ఏ మేరకు కఠిన నిర్ణయాలు తీసుకుంటారనే దానిపైనే ఉమ్మడి చిత్తూరు భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఇన్‌ఛార్జ్‌ల నియామకం, పనితీరపై అసంతృప్తి:. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ క్షేత్రస్థాయిలో తీవ్రమైన నాయకత్వ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ముఖ్యంగా ఇన్‌ఛార్జ్‌ల నియామకం, వారి పనితీరుపై పార్టీ క్యాడర్ తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నదట. నాలుగు కీలక నియోజకవర్గాల్లో పరిస్థితి 'చుక్కాని లేని నావ' వలె మారిందట. ఈ సంక్షోభానికి ప్రధాన కారణం, ఇతర పార్టీల నుంచి అరువు తెచ్చుకున్న నేతలకు కీలక పదవులు ఇవ్వడం, వారు లోకల్ నాయకులను విస్మరించి, తమ సొంత కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇవ్వడమేనని క్యాడర్ ఆరోపిస్తోంది. శంకర్ యాదవ్, దొరస్వామి నాయుడు ప్రయత్నాలు:. తంబళ్లపల్లి నియోజకవర్గంలో పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారింది. గత ఎన్నికలకు ముందు వైసీపీ నుంచి టీడీపీలో చేరి టికెట్ పొందిన జయచంద్రారెడ్డి ఇటీవలే నకిలీ మద్యం వ్యవహారంలో చిక్కుకోవడంతో పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారు. ఆయన పార్టీలో చేరిన సమయంలోనే స్థానిక క్యాడర్ తీవ్రంగా వ్యతిరేకించినా, కడప జిల్లాకు చెందిన కొందరు నేతల సహకారంతో టికెట్ సంపాదించారట. గత 16 నెలలుగా ఆయన పార్టీ శ్రేణులను అనేక ఇబ్బందులకు గురిచేశారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇన్‌ఛార్జ్ నియామకం కంటే, సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని స్థానిక క్యాడర్ పట్టుబడుతోందట. మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ కుమార్ రెడ్డి తిరిగి వస్తారని ప్రచారం జరుగుతున్నా, గతంలో ఆయన చంద్రబాబుపై చేసిన విమర్శల కారణంగా టీడీపీ కార్యకర్తలు అంతగా ఇంట్రెస్ట్ చూపట్లేదట. మరోవైపు, శంకర్ యాదవ్, తెలుగు యువత నాయకుడు కట్టా దొరస్వామి నాయుడు ఇన్‌ఛార్జ్ పదవి కోసం ప్రయత్నాలు చేస్తుండగా, క్యాడర్ మాత్రం ద్విసభ్య కమిటీ ఏర్పాటు చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో ముందుకు వెళ్లాలని కోరుకుంటోందట. త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్:. తిరుపతి నియోజకవర్గంలో కూడా ఇదే విధమైన నాయకత్వ శూన్యత నెలకొని ఉందట. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఇన్‌ఛార్జ్‌గా ఉన్నప్పటికీ, ఆమెకు సహకరించే నాయకత్వం లేకపోవడంతో ఆమె ప్రయత్నాలు ఫలించడం లేదు. చాలామంది నాయకులు ఇన్‌ఛార్జ్ పదవి కోసం ప్రయత్నించి, ఆశలు వదులుకుని సైలెంట్ అయ్యారు. ఇక్కడ జనసేన ఎమ్మెల్యే ఉండటం, అధిక సంఖ్యలో వైసీపీ నుంచి వచ్చిన కార్పొరేటర్లు జనసేన వైపు మొగ్గు చూపడం పార్టీని బలహీనపరుస్తోంది. దీనికి తోడు, నగర పాలక సంస్థలో అవినీతి, దందాలు పెరిగిపోవడంతో సామాన్య ప్రజలు అల్లాడుతున్నారు, ఫలితంగా టీడీపీ క్యాడర్ తీవ్రమైన మానసిక క్షోభకు లోనవుతోందట. ఈ పరిస్థితుల దృష్ట్యా, క్యాడర్ త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తోందట. జె.బి. శ్రీనివాస్, మబ్బు నారాయణ రెడ్డి, దంపూరి భాస్కర్ యాదవ్ లతో కూడిన కమిటీ ఏర్పాటు చేస్తే మూడు బలమైన సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం లభించి, పార్టీ బలోపేతం అవుతుందని వారి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. డివిజన్ ఇన్‌ఛార్జ్‌ల నియామకంలో కూడా బలహీనులను పెట్టారనే విమర్శలున్నాయి. సత్యవేడులో కన్వీనర్‌గా శ్రీపతి బాబు తొలగింపు:. సత్యవేడులో పరిస్థితి మరింత విచిత్రంగా ఉంది. ఎన్నికల ముందు వైసీపీ నుంచి వచ్చి, అందరి వ్యతిరేకత మధ్య విజయం సాధించిన సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిమూలం తర్వాత జరిగిన పరిణామాలతో ఇరుక్కుపోయారు. ముఖ్యంగా గ్రావెల్ మాఫియా చేసిన కుట్ర, ఓ మహిళా టీడీపీ నాయకురాలితో ఆయన వీడియో బయటకి రావడం వంటి వాటితో పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారు. ఆ తర్వాత శ్రీపతి బాబును కన్వీనర్‌గా నియమించినప్పటికీ, అధిష్టానం ఆయన్ను తొలగించి కాంట్రాక్టర్ శంకర్ రెడ్డిని ప్రోగ్రామ్ కన్వీనర్‌గా నియమించింది.. ఆయనే ఇన్‌ఛార్జ్‌గా చెప్పుకుంటున్నారు. శంకర్ రెడ్డి పార్టీలో చేరిన వెంటనే తన సామాజిక వర్గాన్ని మొత్తం పార్టీలోకి చేర్చి, వారికి అన్ని వ్యవహారాలు అప్పగించడంతో స్థానిక టీడీపీ క్యాడర్ తీవ్ర స్థాయిలో అగ్రహం వ్యక్తం చేస్తోంది. తాజాగా, ఓ దేవాలయం ధర్మకర్తల నియామకంలో వివాదస్పద మాజీ టీటీడీ బోర్డు మెంబర్ శేఖర్ రెడ్డి అనుచరుడికి అవకాశం కల్పించడం, అనేక కేసులు ఉన్న వ్యక్తిని చైర్మన్‌గా నియమించడం మరింత వివాదాన్ని రేపింది. ఇక్కడ కూడా తంబళ్లపల్లి మాదిరిగానే భవిష్యత్తులో పార్టీకి నష్టం చేకూర్చవచ్చని క్యాడర్ ఆందోళన చెందుతోంది. కోల్డ్ స్టోరేజ్‌లో పార్లమెంటరీ అధ్యక్షుల నియామకం:. ప్రతిష్టాత్మకమైన పుంగనూరు నియోజకవర్గంలోనూ ఇదే సమస్య తలెత్తింది. ఇన్‌ఛార్జ్ అయిన చల్లా బాబు రెడ్డి చుట్టూ ఉన్న కోటరీతో స్థానిక కార్యకర్తలు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. గతంలో పార్టీ కోసం నష్టపోయిన, జైళ్లకు వెళ్లిన కార్యకర్తలను ఏమాత్రం పట్టించుకోకుండా, ఆయన కోటరీ తమను ఇబ్బంది పెడుతోందని, ముఖ్యంగా వైసీపీలో తమపై దాడులు చేసిన వారికి అండగా నిలుస్తోందని ఆరోపణలు వచ్చాయి. గతంలో రామకృష్ణ అనే టీడీపీ కార్యకర్త హత్యను కూడా దీనికి నిదర్శనంగా చూపుతున్నారు. అధికారం చేతికి వచ్చినా, కార్యకర్తలు తమ అధికార దర్పం చూపించుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారని తెలుస్తోంది. పార్లమెంటరీ అధ్యక్షుల నియామకం కూడా కోల్డ్ స్టోరేజ్‌లో ఉండిపోయింది. మొత్తం మీద, ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి మంత్రి ప్రాతినిధ్యం లేకపోవడం, సీనియర్ నాయకులు పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టకపోవడం వంటి పరిస్థితుల్లో, కొత్త ఇన్‌ఛార్జ్‌లు, అధ్యక్షుల నియామకం తర్వాత అయినా తమను పట్టించుకునే వారు ఉంటారని కార్యకర్తలు ఆశగా ఎదురుచూస్తున్నారు

# ఏపీలో ఆల్ ఇన్ వన్ యాప్

**ఒంగోలు, అక్టోబరు 29, పెన్ పవర్:** విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఏపీఎస్పీడీసీఎల్ ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా బిల్లు చెల్లింపులు, కొత్త కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవడం సులభం కానుంది. అంతేకాకుండా.. ఇంట్లో ఉండే ఎలక్ట్రానిక్ ఉపకరణాలు ఎంత కరెంటు ఉపయోగిస్తున్నాయో ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. ఏమైనా సందేహాలు ఉంటే అధికారులతో నేరుగా సంప్రదించే అవకాశం ఈ యాప్ ద్వారా కల్పించారు. కాగా ఇటీవల, విద్యుత్ సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ అధికారులను హెచ్చరించారు.విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సరికొత్త సాంకేతికతను ఉపయోగిస్తోంది. వినియోగదారుల సమస్యలను మరింత వేగంగా, సమర్థంగా పరిష్కరించడానికి ఏపీఎస్పీడీసీఎల్ యాప్‌లో ప్రత్యేక ఫీచర్లు అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్‌ను ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లలో.. ప్లేస్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీనిద్వారా వచ్చిన సమస్యలను విద్యుత్తు శాఖ అధికారులు పరిశీలిస్తారు. అనంతరం వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తారుయాప్ ద్వారా విద్యుత్ బిల్లులు సులభంగా చెల్లించొచ్చు. బిల్‌పే అనే ఆప్షన్ ద్వారా సర్వీసు నంబరు, మొబైల్ నంబర్ ఎంటర్ చేస్తే.. వినియోగదారులు వాడిన యూనిట్లు.. చెల్లించాల్సిన నగదు.. బిల్ లెడ్జర్ వివరాలు ప్రత్యక్షమవుతాయి. అనంతరం పేమెంట్ చేయాల్సి ఉంటుంది. ఇక కొత్త విద్యుత్ కనెక్షన్ కోసం అప్లికేషన్ కూడా చేసుకోవచ్చు. అందుకోసం అన్ని వివరాలను యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ దరఖాస్తును అధికారులు పరిశీలించి కొత్త కనెక్షన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటారు. కాగా, ఇంట్లో ఏయే ఎలక్ట్రానిక్ పరికరాలు ఎంత విద్యుత్తు వినియోగిస్తున్నాయో.. ఈ యాప్‌లో ఉన్న ఎనర్జీ కాలిక్యులేటర్ ద్వారా తెలుసుకోవచ్చు. నెలవారీ విద్యుత్తు మీటరు రీడింగ్ వివరాలు ఎంటర్ చేస్తే.. ఆ సమాచారం కనిపిస్తుంది. అంతేకాకుండా, కరెంట్ ఆదా చేయడానికి కూడా ఈ యాప్‌లో సలహాలు, సూచనలు ఉంటాయి. విద్యుత్ అధికారుతో కూడా నేరుగా మాట్లాడి సమస్యలు తెలిపే వెసులుబాటు ఈ యాప్‌లో ఉంది.సూపర్ యాప్ ద్వారా కస్టమర్ సేవలు కూడా అందిస్తోంది ఏపీఎస్పీడీసీఎల్. వినియోగదారులు తమ సమస్యలను ఈ యాప్‌లో పొందుపరచొచ్చు. విద్యుత్తు శాఖ అందిస్తున్న సేవలపై ఫీడ్‌బ్యాక్ కూడా ఇవ్వొచ్చు. సంతృప్తి లేదా అసంతృప్తి తెలియజేయొచ్చు. వినియోగదారుల పరిధిలోని అధికారుల ఫోన్ నంబర్లు ఈ యాప్‌లో ఉంటాయి. వారికి ఫోన్ చేసి సందేహాలు అడిగి తెలుసుకోవచ్చు. అంతేకాకుండా వినియోగదారులకు సంబంధించిన టారిఫ్ వివరాలు కూడా యాప్‌లో ఉంటాయి.విద్యుత్ వినియోగదారులకు మెరుగైన, సత్వర సేవలను అందించాలని ఇటీవల ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివ శంకర్ లోతేటి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అక్టోబర్ 22న ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో 9 సర్కిళ్ల సూపరింటెండింగ్ ఇంజినీర్లతో వీడియో కాన్ఫరెన్స్
సమావేశంలో నిర్వహించారు. వినియోగదారుల మన్ననలు పొందేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. సంస్థ పరిధిలోని 410 సెక్షన్లలో వినియోగదారులకు అందుబాటులో ఉంటూ నిరంతర విద్యుత్ సరఫరా, లో ఓల్టేజ్ సమస్య లేకుండా చేయడానికి అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్ సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటామని శివ శంకర్ వార్నింగ్ ఇచ్చారు.

# పొగాకు వద్దంటే వినరే...

**గుంటూరు, అక్టోబరు 29,పెన్ పవర్:**
ప్రభుత్వం వద్దన్నా రైతులు బర్లీ పొగాకు సాగును ఆపడం లేదు. ఖరీఫ్ లో 21 వేల ఎకరాల్లో సాగు చేయగా, అందులో 15 వేల ఎకరాలు బర్లీ పొగాకే. కొనుగోలుదారుల స్పష్టత లేక, ధరలు పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం కొనుగోళ్లు చేపట్టినా, సమస్య తీరడం లేదు. రబీలోనూ సాగు పెరిగే అవకాశం ఉంది.ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం వద్దని చెప్పినా రైతులు వినడం లేదు.. నిషేధించినా సరే వెనక్కు తగ్గడం లేదు. రాష్ట్రంలో రైతులు బర్లీ పొగాకు సాగు ఆగడం లేదు. ఈసారి ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటికే 21 వేల ఎకరాల్లో రైతులు ఈ బర్లీ పొగాకు వేశారు. అత్యధికంగా ప్రకాశం జిల్లాలో 11,400 ఎకరాల్లో, పల్నాడు జిల్లాలో 4,600 ఎకరాల్లో, కర్నూలు జిల్లాలో 4,000 ఎకరాల్లో బర్లీ పొగాకు సాగు చేశారు. మొత్తం 21 వేల ఎకరాల్లో, 15 వేల ఎకరాలు బర్లీ పొగాకే. ఎఫ్‌సీవీ (ఫుల్ క్యూర్డ్ వర్జీనియా పొగాకు) రకం కేవలం 6 వేల ఎకరాల్లోనే సాగైంది.. ఏడు జిల్లాల్లో కొద్ది విస్తీర్ణంలో సాగు చేశారు. మొత్తం 21 వేల ఎకరాల్లో.. 6 వేల ఎకరాలు ఫుల్ క్యూర్డ్ వర్జీనియా పొగాకు (ఎఫ్‌సీవీ) రకం కాగా.. మిగిలిన 15 వేల ఎకరాలు బర్లీ పొగాకు. ఈ పొగాకును ఎవరు కొనుగోలు చేస్తారు.. ఎంత ధరకు కొనుగోలు చేస్తారో కూడా క్లారిటీ లేదు.చాలామంది రైతులు మరే పంట వేయాలో తెలియక చాలామంది పొగాకు సాగు వైపే మొగ్గు చూపుతున్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే.. రబీ సీజన్‌లో కూడా బర్లీ పొగాకు సాగు మరింత పెరిగే అవకాశం ఉంది. అప్పుడు ధరలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. గతేడాది క్వింటాలుకు రూ.15 వేలు పలికిన బ్లాక్ బర్లీ, వైట్ బర్లీ పొగాకు ధరలు ఈ ఏడాది గణనీయంగా పడిపోయాయి. వ్యాపారులు కొనుగోలు చేయడానికి ముందుకు రాకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతుల



కష్టాలను గుర్తించిన ప్రభుత్వం, వారిని ఆదుకోవడానికి ముందుకు వచ్చింది. మార్క్‌ఫెడ్ ద్వారా 19.73 మిలియన్ కిలోల బ్లాక్ బర్లీని కొనుగోలు చేసింది. క్వింటాలుకు రూ.12 వేలు ధర నిర్ణయించినా, చాలా మంది రైతులకు ఆ ధర కూడా దక్కలేదు. కొనుగోలు ప్రక్రియలో ధరలో కోత పడిందని రైతులు చెబుతున్నారు.ప్రైవేట్ వ్యాపారుల ద్వారా మరో 50 మిలియన్ (5 కోట్ల) కిలోల పొగాకును కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అయినప్పటికీ, ఇంకా చాలా మంది రైతుల ఇళ్లలో పొగాకు అమ్ముడుపోకుండానే మిగిలిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైట్ బర్లీ సాగు చేసిన రైతులు కూడా ఈ ఏడాది నష్టాలనే ఎదుర్కొన్నారు. గత ఏడాది క్వింటాలుకు రూ.15 వేలు లభించిన ధర, ఈ ఏడాది రూ.12 వేల నుంచి అతికష్టం మీద మాత్రమే రూ.15 వేలకు చేరింది. అంటే ధరలో పెద్దగా పెరుగుదల లేదని, కొందరు రైతులు రూ.12 వేలకే అమ్ముకోవాల్సి వచ్చిందని చెబుతున్నారు. కర్నూలు, నంద్యాల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో వైట్ బర్లీ పొగాకు సాగు ఎక్కువగా ఉంది. ఈ జిల్లాలలోని రైతులు ఈ ధరల పతనంతో తీవ్రంగా నష్టపోయారు. వ్యాపారులు ముందుకు రాకపోవడం, ప్రభుత్వ కొనుగోళ్లు కూడా ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రైతులు ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఏపీ ప్రభుత్వం హెచ్‌డీ బీఆర్‌జీ, హెచ్‌డీ బర్లీ, బ్లాక్ బర్లీ వంటి పొగాకు రకాల సాగును నియంత్రించింది. ఈ నియంత్రణలో భాగంగా, జిల్లా స్థాయిలో కలెక్టర్, డివిజన్ స్థాయిలో ఆర్డీవో, మండల స్థాయిలో తహసీల్దార్‌ల నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేశారు.

# గ్రేటర్ సిటీగా తిరుపతి

**తిరుపతి, అక్టోబరు 29, పెన్ పవర్:**
తిరుపతి ఇక గ్రేటర్ సిటీగా మారనుంది! 30 చ.కి.మీ నుంచి 284 చ.కి.మీకి విస్తరించనున్న నగరం, 4.5 లక్షల నుంచి 7.5 లక్షలకు పెరగనున్న జనాభా. గ్రామీణ, చంద్రగిరి, రేణిగుంట, ఏర్పేడు మండలాల్లోని 63 గ్రామ పంచాయతీలు విలీనం కానున్నాయి. సీఎం ఆదేశాలతో ఈ ప్రతిపాదనలు ప్రభుత్వ ఆమోదం కోసం సిద్ధమయ్యాయి. తిరుపతి రూపురేఖలు మారనున్నాయని చెబుతున్నారు. ప్రభుత్వం ఆమోదం రాగానే తిరుపతి గ్రేటర్ సిటీగా మారనుంది.ఆంధ్రప్రదేశ్‌లో మరో నగరం గ్రేటర్ సిటీగా మారుతోంది. గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనలకు తిరుపతి నగరపాలక సంస్థ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు తిరుపతి నగరం విస్తీర్ణం 30.17 చ.కి.మీ నుంచి 283.80 చ.కి.మీకి పెరుగుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు.. తిరుపతి మహా నగరపాలికలో తిరుపతి గ్రామీణ, చంద్రగిరి, రేణిగుంట, ఏర్పేడు మండలాల్లోని 63 గ్రామ పంచాయతీలను విలీనం చేయాలని జిల్లా యంత్రాంగం ఈ ప్రతిపాదనలు చేసింది. ఈ మేరకు తిరుపతి గ్రేటర్ తీర్మానాన్ని ప్రభుత్వ ఆమోదం కోసం పంపుతున్నట్లు మేయర్ డాక్టర్ శిరీష ప్రకటించారు.ఎస్వీయూ సెనేట్ హాల్లో జరిగిన కౌన్సిల్ సమావేశంలో, కమిషనర్ ఎన్.మౌర్య 108 అంశాలతో కూడిన ఎజెండాను ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనలకు కౌన్సిల్ ఆమోదం లభించింది. ఈ విస్తరణతో తిరుపతి నగరం విస్తరించనుంది.







ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల తిరుపతి పర్యటనలో నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఈ విస్తరణ అవసరమని సూచించారు. ఈ సూచనల మేరకు జిల్లా యంత్రాంగం గ్రామ పంచాయతీలను విలీనం చేసే ప్రతిపాదనలను రూపొందించింది. ఈ ప్రతిపాదనలు ప్రభుత్వ ఆమోదం పొందిన తర్వాత గ్రేటర్ తిరుపతి ఏర్పడనుంది.గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనలు తాత్కాలికంగా వాయిదా వేయాలని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. చంద్రగిరి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యేల అభిప్రాయాలు తెలుసుకుని, మరిన్ని పంచాయతీలను విలీనం చేయాలని కోరారు. అయితే వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు దీనికి అంగీకరించలేదు.. వారు వెంటనే ఓటింగ్‌కు డిమాండ్ చేశారు. మేయర్ శిరీష కో ఆప్షన్ సభ్యులు, ఎంపీ, ఎమ్మెల్సీల అభిప్రాయాలను సేకరించారు. ఎక్కువమంది సభ్యులు గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనకు మద్దతు ఇవ్వడంతో మెజారిటీ సభ్యుల ఆమోదంతో గ్రేటర్ ప్రతిపాదనలను ఆమోదించినట్లు మేయర్ శిరీష ప్రకటించారు.తిరుపతి నగరం గ్రేటర్‌గా మారనుంది. ప్రస్తుతం 30 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న తిరుపతి, గ్రేటర్‌గా మారితే 284 చదరపు కిలోమీటర్లకు విస్తరిస్తుంది. జనాభా కూడా 4.50 లక్షల నుండి 7.50 లక్షలకు పెరుగుతుంది. వార్షిక ఆదాయం రూ.149 కోట్ల నుండి రూ.182
కోట్లకు చేరుకుంటుంది. చంద్రగిరి, రేణిగుంట వంటి పెద్ద పంచాయతీలు తిరుపతిలో కలిసిపోతాయి. నగరం విమానాశ్రయం దాటి, వికృతమాల వరకు విస్తరించనుంది. ఈ విస్తరణతో తిరుపతి మరింత అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఈ మార్పులతో తిరుపతి రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయి. అయితే గ్రేటర్ తిరుపతి ఏర్పాటు విషయంలో భౌగోళికంగా ప్రజలకు గానీ, అధికార యంత్రాంగానికి గానీ అసౌకర్యం కలగని రీతిలో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆ మేరకే గ్రేటర్ తిరుపతికి ప్రతిపాదనలు పంపారు.

# టీ20ల్లో సూర్యకుమార్ యాదవ్ అరుదైన రికార్డు

- టీ20ల్లో 150 సిక్సర్లు పూర్తి చేసిన సూర్యకుమార్ యాదవ్
- ఈ ఘనత సాధించిన రెండో భారత బ్యాటర్‌గా గుర్తింపు
- ప్రపంచంలో రెండో వేగవంతమైన ఆటగాడిగా రికార్డు
- 205 సిక్సర్లతో రోహిత్ శర్మ అగ్రస్థానంలో
- వర్షం కారణంగా రద్దయిన భారత్-ఆస్ట్రేలియా తొలి టీ20



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత టీ20 జట్టు కెప్టెన్, విధ్వంసకర బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ తన కెరీర్‌లో మరో అరుదైన మైలురాయిని అందుకున్నాడు. అంతర్జాతీయ టీ20 ఫార్మాట్‌లో 150 సిక్సర్లు బాదిన రెండో భారత క్రికెటర్‌గా చరిత్ర సృష్టించాడు. ఆస్ట్రేలియాతో బుధవారం కాన్‌బెర్రాలోని మనుకా ఓవల్ స్టేడియంలో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో సూర్య ఈ ఘనతను సాధించాడు. ఈ జాబితాలో భారత కెప్టెన్ రోహిత్ శర్మ (205) అగ్రస్థానంలో ఉన్నాడు.

ఈ మ్యాచ్‌లో తన రెండో సిక్సర్ బాదిన వెంటనే సూర్యకుమార్ 150 సిక్సర్ల క్లబ్‌లో చేరాడు. ప్రపంచవ్యాప్తంగా ఈ ఫీట్ సాధించిన ఐదో బ్యాటర్ అతడే కావడం విశేషం. కేవలం 86 ఇన్నింగ్స్‌ల్లోనే సూర్య ఈ మైలురాయిని చేరుకొని, అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన రెండో ఆటగాడిగా నిలిచాడు. యూఏఈకి చెందిన మహమ్మద్ వసీం (66 ఇన్నింగ్స్‌లు) మాత్రమే అతని కంటే ముందున్నాడు. న్యూజిలాండ్ మాజీ ఆటగాడు మార్టిన్ గప్టిల్ (101 ఇన్నింగ్స్‌లు) మూడో స్థానంలో ఉన్నాడు. ఇప్పటివరకు 91 టీ20 మ్యాచ్‌లు ఆడిన సూర్య.. 165కి పైగా స్ట్రైక్ రేట్‌తో, 37 సగటుతో 2,650కి పైగా పరుగులు సాధించాడు. అతని ఖాతాలో 4 సెంచరీలు, 21 అర్ధ సెంచరీలు ఉన్నాయి. దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, భారత గడ్డపై... ఇలా నాలుగు వేర్వేరు దేశాల్లో టీ20 శతకాలు బాదిన ఏకైక ఆటగాడిగా సూర్యకుమార్ అరుదైన రికార్డును కలిగి ఉన్నాడు.


ఈ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ వికెట్ త్వరగా కోల్పోయిన తర్వాత సూర్య (39లి), శుభ్‌మన్ గిల్ (37లి) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. భారత్ 9.4 ఓవర్లలో వికెట్ నష్టానికి 97 పరుగులు చేసిన దశలో వర్షం అడ్డుపడింది. మొదట మ్యాచ్‌ను 18 ఓవర్లకు కుదించినప్పటికీ, వర్షం తగ్గకపోవడంతో అంపైర్లు మ్యాచ్‌ను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

## ఇది అన్యాయమే బాస్: అర్షదీప్ కాకుండా హర్షిత్‌కు ఛాన్స్.. గంభీర్‌పై నెటిజన్స్ విమర్శలు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టీ20లో ఇండియా ప్లేయింగ్ 11 ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఆస్ట్రేలియా లాంటి బౌన్సీ వికెట్ ఉన్న పిచ్ పై ఇద్దరు స్పెషలిస్ట్ స్పిన్నర్లతో మన జట్టు బరిలోకి దిగింది. మిస్టర్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తితో పాటు లెఫ్ట్ హ్యాండ్ స్పిన్నర్ కుల్దీప్ కు చోటు దక్కింది. మరో స్పిన్నర్ అక్షర్ పటేల్ కూడా జట్టులో ఉన్నాడు. ఆడుతుంది ఆస్ట్రేలియాలో అయినా భారత జట్టు మాత్రం ముగ్గురు స్పిన్నర్లను కొనసాగించడం చర్చనీయాంశంగా మారుతోంది. ఆసియా కప్ లో ఉపఖండపు పిచ్ లు కావడంతో ముగ్గురు స్పిన్నర్లలను ఆడించడంలో అర్థం ఉంది. కానీ ఫాస్ట్ బౌలింగ్ కు అనుకూలించే ఆసీస్ గడ్డపై ముగ్గురు స్పిన్నర్లు అవసరం లేదు. ముగ్గురు స్పిన్నర్ల వ్యూహాన్ని పక్కన పెడితే అంతకంటే షాకింగ్ న్యూస్ మరొకటి ఉంది. అదేంటో కాదు ఫాస్ట్ బౌలర్ అర్షదీప్ సింగ్ కు తుది జట్టులో స్థానం ఇవ్వకుండా హర్షిత్ రానాకు చోటు కల్పించారు. ఈ నిర్ణయం చాలామంది క్రికెట్ ఫ్యాన్స్ కు షాక్ ఇచ్చింది. అర్షదీప్ టీ20ల్లో అరంగేట్రం చేసినప్పటి నుంచి నిలకడగా రాణించడంతో పాటు ఇండియా తరపున పొట్టి ఫార్మాట్ లో టాప్ వికెట్ టేకర్. మరోవైపు హర్షిత్ రానాకు పెద్దగా అంతర్జాతీయ అనుభవం లేదు. అయినప్పటికీ అర్షదీప్ ను పక్కనపెట్టి హర్షిత్ కు ఛాన్స్ ఇవ్వడంతో నెటిజన్స్ టీమిండియా హెడ్ కోచ్ గంభీర్ పై విమర్శల వర్షం కురిపిస్తున్నారు. గంభీర్ కారణంగానే హర్షిత్ రానా జట్టులో కొనసాగుతున్నాడని ఫైరవుతున్నారు. అర్షదీప్ సింగ్ కు బ్యాటింగ్ నేర్చుకోవాలని కొంతమంది సలహాలు ఇస్తున్నారు. టాప్ వికెట్ టేకర్ కు జట్టులో ప్లేస్ లేకపోవడం విచారకరం అని కామెంట్స్ చేస్తున్నారు. ఈ మ్యాచ్ లో హర్షిత్ రానా రాణించకపోతే గంభీర్ ను ట్రోల్ చేయడం ఖాయంగా కనిపిస్తుంది. ప్రస్తుతం జరుగుతున్న మ్యాచ్ విషయానికి వస్తే టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేస్తున్న ఇండియా ప్రస్తుతం 9.4 ఓవర్లలో వికెట్ నష్టానికి 97 పరుగులు చేసింది. ఈ దశలో వర్షం కారణంగా మ్యాచ్ ఆగిపోయింది. వర్షం కారణంగా మ్యాచ్ ను 18 ఓవర్లకు కుదించారు. క్రీజ్ లో గిల్ (37), సూర్య కుమార్ యాదవ్ (39) ఉన్నారు. అభిషేక్ శర్మ (19) విఫలమయ్యాడు.

## సెమీ ఫైనల్ పోరు.. టాస్ గెలిచిన ఇంగ్లాండ్.. సౌతాఫ్రికా బ్యాటింగ్






**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళల వరల్డ్ కప్ లో భాగంగా బుధవారం (అక్టోబర్ 29) ఇంగ్లాండ్, సౌతాఫ్రికా జట్ల మధ్య తొలి సెమీస్ ప్రారంభమైంది. గౌహతి వేదికగా బర్సపారా క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్ లో ఇంగ్లాండ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. ఈ కీలకమైన సెమీస్ లో సౌతాఫ్రికా ఒక మార్పుతో బరిలోకి దిగుతుంది. మసాబాటా క్లాస్ స్థానంలో ప్లేయింగ్ 11 లోకి అన్నేకే బాష్ వచ్చింది. మరోవైపు ఇంగ్లాండ్ ప్లేయింగ్ 11లో ఎలాంటి మార్పులు చేయలేదు. ఈ మ్యాచ్ లో గెలిచిన జట్టు ఆదివారం (నవంబర్ 2) ఆస్ట్రేలియా లేదా ఇండియాతో ఫైనల్ మ్యాచ్ ఆడుతుంది. ఇంగ్లండ్ ఇప్పటికే నాలుగుసార్లు విజేతగా నిలిచి ఐదో ట్రోఫీపై గురి పెట్టగా.. తొలిసారి సెమీస్ చేరిన సఫారీ టీమ్ ఫైనల్ చేరాలని భావిస్తోంది. స్పిన్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో తమ బలహీనతను సరిదిద్దుకొని ఇంగ్లిష్ టీమ్ పని పట్టాలని ఆశిస్తోంది. నాకౌట్ దశకు చేరుకునే క్రమంలో సౌతాఫ్రికా రెండు భారీ ఓటములను చవిచూసింది. ఈ రెండు సందర్భాల్లోనూ స్పిన్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో ఆ టీమ్ బ్యాటింగ్ తడబడింది. తమ తొలి మ్యాచ్‌లో 69 రన్స్‌కే ఆలౌటైన సఫారీలు.. ఆ తర్వాత న్యూజిలాండ్, ఇండియాపై గెలిచినా, లీగ్ దశలో ఆస్ట్రేలియాపై 97 రన్స్ కే కుప్పకూలడం ఆ టీమ్ స్పిన్ వీక్‌నెస్‌ను మరోసారి స్పష్టం చేసింది. ఈ బలహీనతను మరోసారి సొమ్ము చేసుకోవాలని ఇంగ్లండ్ పట్టుదలతో ఉంది. ఆ జట్టు స్పిన్ త్రయం సోఫీ ఎకిల్‌స్టోన్, లిన్సీ స్మిత్, చార్లీ డీన్ సఫారీ బ్యాటర్లను కట్టడి చేయాలని చూస్తున్నారు. అయితే, తమ చివరి మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ భుజానికి గాయమైన ఎకిల్‌స్టోన్ ఈ మ్యాచ్‌కు అందుబాటులో ఉండటంపై ఇంకా స్పష్టత రాలేదు. మరోవైపు, సౌతాఫ్రికా తరఫున కెప్టెన్ లారా వోల్‌వార్ట్ ఏడు మ్యాచ్‌ల్లో 50.16 సగటుతో 301 రన్స్ చేసి టీమ్‌ను ముందుండి నడిపించింది. అయితే, ఆమె మినహా తజ్మిన్ బ్రిట్స్, సునే లూస్, మరిజేన్ కాప్ వంటి కీలక బ్యాటర్లు నిలకడగా రాణించకపోవడం జట్టును ఆందోళనకు గురిచేస్తోంది.



# ఎనర్జిటిక్ స్టార్ తో 'ఓజీ' భామా?

చెన్నై బ్యూటీ ప్రియాంక అరుల్ మోహన్ పరిచయం అసవరం లేని పేరు. నాని హీరోగా నటించిన %-%గ్యాంగ్ లీడర్%-% తో ఎంట్రీ ఇచ్చిన అమ్మడు అటుపై %-%సరిపోదా శనివారం%-% తో మరో హిట్ ఖాతాలో వేసుకుంది. ఇటీవల రిలీజ్ అయిన %-%ఓజీ%-% లో భాగమైంది. ఈ సినిమా విజయంతోనూ ప్రియాంక పేరు వైరల్ గా మారింది. అయితే టాలీవుడ్ లో అమ్మడి కెరీర్ మాత్రం ఇంకా ఊపందుకోలేదు. కెరీర్ ప్రారంభమై ఐదేళ్లు అవుతున్నా? వేగం పుంజుకోలేదు. అందం ..అభినయం అన్ని ఉన్నా? అవకాశాలు అందుకోవడంలో వెనుకబడుతోంది. మరి ఈ వెనుక బాటుకు కారణం ఏంటి?



అన్నది సస్పెన్స్.

**కెరీర్ ఇంకా స్లోగానే:**

అమ్మడు గ్లామర్ ఎలివేషన్లకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వదు. వీలైనంత వరకూ నటనకు ఆస్కారం ఉన్న పాత్రలవైపే అడుగులు వేస్తుంది. మరి ఇలా ఇంకెంత కాలం నెట్టుకొస్తుందో చూడాలి. ప్రస్తుతం తమిళ్ లో %-%కెవిన్%-% అనే ఓ సినిమా చేస్తోంది. ఈ సినిమా మినహా కొత్త ఛాన్సులేవి లేవు. అయితే తాజాగా ఎనర్జిటిక్ స్టార్ రామ్ అప్ కమింగ్ ప్రాజెక్టో ఛాన్స్ అందుకుందనే ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం రామ్ హీరోగా మహేష్ దర్శకత్వంలో %-%ఆంధ్రా కింగ్ తాలూకా%-% అనే చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. అన్ని పనులు పూర్తి చేసుకుని నవంబర్ లో ఈ చిత్రం రిలీజ్ రానుంది.

**ఎవరికైనా సరైన రోల్:**

అటుపై రామ్.. కిషోర్ గోపు అనే కొత్త కుర్రాడితో ఓ సినిమా చేయనున్నాడు. ఇప్పటికే స్టోరీ లాక్ అయింది. ప్రస్తుతం గోపీ ఆ సినిమాకు సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉన్నాడు. ఇందులో హీరోయిన్ గా ప్రియాంక పేరు పరిశీలనలో ఉందని సమాచారం. రామ్ ఇమేజ్ కు తగ్గ హీరోయిన్లను కొంత మందిని పరిశీలించగా అందులో ప్రియాంక కూడా ఉందని తెలిసింది. ఇది లవ్ అండ్ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్. సినిమాలో హీరోయిన్ పాత్రకు ప్రాధాన్యత ఉందిట. హీరోకి ధీటుగా హీరోయిన్ పాత్ర ఉంటుందంటున్నారు. ఈనేపథ్యంలో రామ్ సరసన ఏ నాయిక ఎంపికైనా మంచి పాత్ర పడ్డట్లే.

**నాని అందుకే రిపీట్ చేసాడు:**

ప్రియాంక మోహన్ మంచి పెర్ఫార్మర్ అని తొలి సినిమాతోనే నిరూపించింది. అటుపై శర్వానంద్ కు జోడీగా న టించిన %-%శ్రీకారం%-% లోనూ అలరించింది. అందులోనూ నటనకు ఆస్కారం ఉన్న పాత్రలోనే కనిపించింది. తనలో ఆస్కిల్స్ చూసే నాని మళ్లీ %-%సరిపోదా శనివారం%-%లో హీరోయిన్ ఛాన్స్ ఇచ్చాడు. మరి ఈ బ్యూటీలో స్కిల్స్ ను రామ్ అండ్ కో ఎంత వరకూ వినియోగించుకుంటుందో చూడాలి.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at 38/291-6, Sreerama nagar colony, Near Central prison, KADAPA CITY, KADAPA DISTRICT, ANDHRAPRADESH-516002, Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2231, editorpenpower@gmail.com